# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 333, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 14 - ఫిబ్రవరి - 2025


## ఏపీలోని ఏలూరులో మనిషికి సోకిన బర్డ్ ఫ్లూ



- తొలి కేసు నమోదైందని నిర్ధారించిన వైద్య శాఖ
- మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసిన అధికారులు
- ఉభయ గోదావరి జిల్లాల్లో 50 లక్షల కోళ్ల మృతి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో బర్డ్ ఫ్లూ కలకలం రేగుతోంది. ఏలూరు జిల్లాలో ఓ వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినట్లు వైద్యశాఖ అధికారులు నిర్ధారించారు. జిల్లాలోని ఉంగుటూరు మండల పరిధిలో కోళ్ల ఫారం సమీపంలో మిగతా..2లో

## నూతన ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం



- దశాబ్దాల నాటి చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకు వస్తున్న కేంద్రం
- విపక్షాల నిరసనల మధ్య బిల్లును ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- సభ నుండి వాకౌట్ చేసిన విపక్షాలు

2లో

## గత పదేళ్లలో భారత్ గ్రాడ్యుయేట్లకు కొలువుల జాతర.. కేంద్ర మంత్రి కీలక వివరాలు వెల్లడి



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: దేశంలో గ్రాడ్యుయేట్లకు ఉపాధి సామర్థ్యం గణనీయంగా పెరిగిందని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. 2013లో 33.95 శాతం ఉండగా 2024లో అది 54.81 శాతానికి పెరిగిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన నిపుణులకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల వల్ల ఉపాధి సామర్థ్యం మెరుగుపడిందని ఆయన అన్నారు.

## ఏపీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో మురిగిపోయిన రూ.2,378 కోట్ల గృహ నిర్మాణ నిధులు




- పీఎంఏవై గ్రామీణ్ క్రింద గత ప్రభుత్వం 1,39,243 లబ్దిదారులను తొలగించిందన్న మంత్రి కొలుసు
- గృహ నిర్మాణ నిధులు రూ.3,598 కోట్లను మళ్లించారని వెల్లడి
- అర్హులు అందరికీ గృహాల మంజూరుకు చర్యలు

అమరావతి : గత ప్రభుత్వ హయాంలో సకాలంలో ఇళ్లను పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు రూ.2,378 కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయాయని ఏపీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గృహ నిర్మాణ నిధులు దాదాపు రూ.3,598 కోట్లను మళ్లించి నిరుపేదలకు ఎంతగానో అన్యాయం చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని ఆయన తప్పు పట్టారు. నిరుపేదలు అందరికీ శాశ్వత గృహ వసతి కల్పించడంలో పూర్తి స్థాయిలో విఫలమైన గత ప్రభుత్వం మిగతా..2లో

## 'తల్లికి వందనం' అమలు పై తాజా నిర్ణయం - అర్హతలు ఖరారు..!!

### సూపర్ సిక్స్ పెండింగ్ హామీల అమలు దిశగా ప్రభుత్వం కసరత్తు

- 23 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.
- ఈ పథకం అమలు కోసం దాదాపు రూ 10,300 కోట్లు అవసరమని అధికారులు ప్రాథమికంగా అంచన
- రానున్న ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానున్న కొత్త ఆర్థిక సంవత్సరం లో ఈ పథకాలు అమలు
- అమ్మఒడి పథకం అమలు పైన తాజాగా కసరత్తు మొదలైంది
- 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు
- ప్రాథమికంగా 69.16లక్షల మంది ఈ పథకానికి అర్హులుగా విద్యాశాఖ లెక్క తేల్చింది




అమరావతి : ఏపీ ప్రభుత్వం ఈ నెల 28న 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. 23 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. బడ్జెట్ కసరత్తులో భాగంగా అధికారులతో ముఖ్య మంత్రి చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించారు. ప్రాధాన్యతలను నిర్దేశించారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు నిధులు పైన సూచనలు చేసారు.

## దేశంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 300 పైచిలుకు సీట్లు.. మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే వెల్లడి



- బీజేపీ సొంతంగా 281 సీట్లు, కాంగ్రెస్ కు 78 సీట్లే, ఇతరులకు 184 వస్తాయని అంచనా
- జనవరి 2 నుంచి ఫిబ్రవరి 10 వరకు సర్వే
- లక్ష మందికి పైగా ప్రశ్నించి అభిప్రాయ సేకరణ

## ఏపీ పర్యాటకుల కోసం క్రూయిజ్ నౌక రాకపోకల వివరాలు ఇవే



- చెన్నై - విశాఖ - పుదుచ్చేరి మధ్య క్రూయిజ్ నౌక
- జూన్, జులైలో పర్యాటకులకు అందుబాటులోకి
- మూడు సర్వీసుల్లో భాగంగా తొలి సర్వీస్ జూన్ 30న చెన్నై నుంచి విశాఖకు

## హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి...

### గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ నూతన క్యాంపస్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- హైదరాబాద్‌తో మైక్రోసాఫ్ట్ సంస్థకు సుదీర్ఘ అనుబంధం ఉందన్న రేవంత్ రెడ్డి
- భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే అన్న ముఖ్యమంత్రి
- మైక్రోసాఫ్ట్ విస్తరణ ద్వారా మరిన్ని ఉద్యోగాలు వస్తాయన్న రేవంత్ రెడ్డి




2లో

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ నూతన క్యాంపస్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి మైక్రోసాఫ్ట్ సంస్థకు మధ్య సుదీర్ఘ అనుబంధం ఉందని అన్నారు. భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఆయన పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ సంస్థ చేస్తున్న కృషిలో భాగంగా 500 పాఠశాలల్లో ఏఐని వినియోగిస్తూ బోధన జరుగుతోందని తెలిపారు.

## తెలంగాణలో మళ్లీ కులగణన సర్వే.. ప్రత్యేకంగా వారి కోసం మాత్రమే..



2లో

- ఫిబ్రవరి 16 నుండి 28 వరకు కులగణన రీ సర్వే
- 3.1 శాతం మంది కుల గణన సర్వేలో పాల్గొనల
- బీసీల జనాభా గణనీయంగా తగ్గడంపై బీసీ సంఘాల నుంచి అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి
- తెలంగాణలో మళ్లీ కులగణన సర్వే చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు

## బీఆర్ఎస్ పింక్ బుక్.. అంతకంత చెల్లిస్తారు కవిత హెచ్చరిక



హైదరాబాద్ : ఏపీ రాజకీయాలను మార్చేసిన యువనేత నారా లోకేశ్ రెడ్ బుక్.. తెలుగు రాజకీయాలకు రూల్ బుక్కుగా మారుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నారా లోకేశ్ రెడ్ బుక్కు రాస్తున్నట్లు చెప్పడమే కాకుండా.. తన పాదయాత్రలో ఆ పుస్తకాన్ని ప్రదర్శించి కార్యకర్తల్లో జోష్ తెచ్చారు. దీంతో కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేశారు. 10 నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో టీడీపీని విజయతీరాలకు చేర్చారు. ఇక టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి ఏపీ రాజకీయాల్లో రెడ్ బుక్ పై తీవ్ర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే రెడ్ బుక్ నుంచి స్ఫూర్తి పొందిన మరికొందరు నేతలు కూడా రకరకాల పుస్తకాలు రాస్తున్నామని, రాస్తామంటున్నారు.

## వల్లభనేని వంశీ లాంటి మరో నాలుగు మృగాలను కూడా అరెస్ట్ చేయాలి : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



2లో

- వల్లభనేని వంశీ ఒక మృగం అన్న సోమిరెడ్డి
- వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే చంపేసేవారని వ్యాఖ్య
- వంశీలాంటి వారిని శిక్షిస్తేనే సమాజానికి మంచిదన్న సోమిరెడ్డి

## ముప్పయ్యేళ్ళు...జగన్ నయా వ్యూహం !

### ఆయన జగన్ 2.0 అన్నారు అది ఒక ఉత్ప్రేరకం పార్టీకి

2లో

- చాన్స్ ఉన్న చోట సర్దుకుంటాడు. లేని చోట టాటా చెబుతాడు.
- జంపింగ్ చేసేవారు చేసినా క్యాడర్ అయితే డీలా పడదు
- ఆ 2.0 రంగు రుచి వాసన క్యాడర్ కి తెలియకపోయినా అదేదో బాగానే ఉంటుంది
- కూటమి పాలన మీద జనాలకు వ్యతిరేకత అపుడే వచ్చిందని అందువల్ల గెలిచేది వైసీపీయే ఇది రాసి పెట్టుకోండని కూడా భరోసా
- గత పాలనలో ప్రజలకు ఎంతో చేశామని ఈసారి అధికారం వస్తే కార్యకర్తలకే పెద్ద పీట అని జగన్ నమ్మకంగా హామీ



రాజకీయాల్లో ఆశలదే అధిక ప్రాధాన్యం. ఆ మాటకు వస్తే మనిషి ఆశాజీవి. చాన్స్ ఉన్న చోట సర్దుకుంటాడు. లేని చోట టాటా చెబుతాడు. ఇక రాజకీయాల్లో చెప్పనవసరం లేదు. గతంలో ఎలా ఉన్నా ఇపుడు ఓటమి అన్న మూడు అక్షరాలను ఎవరూ జీర్ణించుకోవడం లేదు. అంతదాకా ఎందుకు అధినేతలే మిగతా..2లో

## ఏపీలోని ఏలూరులో మనిషికి సోకిన బర్డ్ ఫ్లూ

మొదటి పేజి తరువాయి

ఉంటున్న వ్యక్తికి ఈ వైరస్ సోకినట్లు తేలింది. దీంతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రత్యేకంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి బర్డ్ ఫ్లూ లక్షణాలు ఉన్న వారిని ప్రత్యేకంగా పరీక్షిస్తున్నారు. శాంపుల్స్ సేకరించి ల్యాబ్ కు పంపిస్తున్నారు. ఏపీలో మనుషుల్లో బర్డ్ ఫ్లూ వైరస్ కు సంబంధించి తొలి కేసు నమోదైందని అధికారులు చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ తీవ్రత ఎక్కువగా ఉంది. కానూరులో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లు ఇప్పటికే నిర్ధారణ కాగా, ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 50 లక్షల పైచిలుకు కోళ్లు ఈ వైరస్ తో చనిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. కొంతకాలం పాటు చికెన్ కు దూరంగా ఉండాలని వైద్య శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. అధికారుల హెచ్చరికలు, సోషల్ మీడియాలో ప్రచారం కారణంగా చికెన్ కొనుగోళ్లు తగ్గడంతో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు పడిపోయాయి.

### నూతన ఆదాయపు పన్ను బిల్లును

## పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్రం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం నూతన ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ విపక్షాలు లోక్‌సభ నుండి వాకౌట్ చేశాయి. ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. ఇందులో భాగంగా ఆదాయపు పన్ను నూతన బిల్లు-2025ను పార్లమెంటు ముందుకు తీసుకువచ్చింది. విపక్షాల నిరసనల మధ్య నిర్మలా సీతారామన్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. దీంతో విపక్షాలు సభ నుండి వాకౌట్ చేశాయి. ఆ తర్వాత కాసేపటికి లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఇప్పటివరకు ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో ఇది సంక్లిష్టంగా మారింది. పన్ను చెల్లింపుదారులకు వ్యయాలు పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు.ద

### గత పదేళ్లలో భారత్ గ్రాడ్యుయేట్లకు కొలువుల జాతర..

## కేంద్ర మంత్రి కీలక వివరాలు వెల్లడి

మొదటి పేజి తరువాయి

గాంధీనగర్‌లో బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ (బిమ్‌స్టెక్) యూత్ సమ్మిట్‌ను మంత్రి మాండవియా ప్రారంభించారు. బిమ్స్‌టెక్ దేశాల జనాభాలో 60 శాతానికి పైగా 35 ఏళ్లలోపు వారే ఉన్నారని, భారత్ నైపుణ్యం, వనరులు, దార్శనికతను అందించడం ద్వారా ప్రముఖ పాత్ర పోషించడానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ దేశాలన్నీ సమిష్టి వృద్ధి, అభివృద్ధికి అవకాశాన్ని అందిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాండవీయ మాట్లాడుతూ.. నైపుణ్యం కలిగిన నిపుణులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నైపుణ్య అంతరాన్ని తగ్గించడానికి భారత్ వివిధ చర్యలు చేపట్టిందన్నారు. 1.5 కోట్లకు పైగా యువత AI, రోబోటిక్స్, డిజిటల్ టెక్నాలజీలలో శిక్షణ పొందినట్లు వెల్లడించారు. వీరంతా స్కిల్ ఇండియా పథకం కింద భవిష్యత్ ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన ఈ చొరవ నేపథ్యంలో గత దశాబ్దంలో దేశంలో గ్రాడ్యుయేట్ల ఉపాధి సామర్థ్యం 2013లో 33.95 శాతం నుంచి 2024లో 54.81 శాతానికి గణనీయంగా పెరిగిందని, ఇది ఉద్యోగ సంసిద్ధతలో 61 శాతం మెరుగుదలను సూచిస్తుందని ఆయన అన్నారు. బిమ్స్‌టెక్ ఆర్గనైజేషన్‌లో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయిలాండ్ సభ్యదేశాలు. ఈ దేశాల సహకారాన్ని ప్రోత్సహించడానికి, అనుభవాలు పంచుకోవడానికి, యువత సాధికారత, అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాండవీయ మాట్లాడుతూ.. బిమ్స్‌టెక్ అంటే ప్రభుత్వాలు కలిసి పనిచేయడం మాత్రమే కాదని, ప్రజలను అనుసంధానించడం, యువతకు సాధికారత కల్పించడం, ఉమ్మడి శ్రేయస్సు భవిష్యత్తును నిర్మించడం అని అన్నారు. ఈ ప్రయాణంలో భారత్ ప్రముఖ పాత్ర పోషించడానికి కట్టుబడి ఉందన్నారు. ప్రాంతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి దేశ యువతకు నైపుణ్యం, వనరులు మరియు దార్శనికతను అందిస్తుందని ఆయన అన్నారు. %దీ×మీుజుజ% దేశాల్లో దాదాపు 1.8 బిలియన్ల ప్రజలు ఉన్నారని, ఇది ప్రపంచ జనాభాలో దాదాపు 22 శాతంగా పేర్కొన్నారు.

### దేశంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే

## ఎన్డీయేకు 300 పైచిలుకు సీట్లు.. మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలో నరేంద్ర మోదీ హవా మళ్లీ పెరుగు తోందని తాజా సర్వే ఒకటి వెల్లడించింది. ఇప్పటికిప్పుడు లోక్ సభకు ఎన్నికలు జరిగితే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి 343 పైచిలుకు సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేసింది. ఇందులో బీజేపీ సొంతంగా 281 స్థానాలు గెలుచుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ కేవలం 78 సీట్లకే పరిమితమవుతుందని చెప్పింది. ఈమేరకు మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే ఈ వివరాలను వెల్లడించింది. ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9 వరకు దేశవ్యాప్తంగా 1,25,123 మందిని ప్రశ్నించి, వారి అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపింది. 2024 లోక్ సభ ఎన్నికల్లో 400 కే పార్ అంటూ మోదీ పిలుపునివ్వగా 292 స్థానాల్లో మాత్రమే ఎన్డీయే గెలిచింది. అయితే, ఎన్నికలు పూర్తయిన ఆరు నెలల తర్వాత ప్రస్తుతం బీజేపీ గణనీయంగా పుంజుకుందని, ఎన్డీయే కూటమికి ప్రజాదరణ పెరిగిందని మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే వెల్లడించింది. మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం బీజేపీ క్యాడర్ లో జోష్ పెంచిందని తెలిపింది. ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయే కూటమి 343 సీట్లలో విజయ ఢంకా మోగిస్తుందని చెప్పింది. 232 సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి ప్రస్తుతం 188 సీట్లను దక్కించుకుంటుందని పేర్కొంది. దేశవ్యాప్తంగా బీజేపీ హవా పెరుగుతుండగా కాంగ్రెస్ ప్రాభవం పడిపోతోందని, ఓట్ షేర్ ఏకంగా 20 శాతం పడిపోతుందని తెలిపింది.

### ఏపీ పర్యాటకుల కోసం

## క్రూయిజ్ నౌక రాకపోకల వివరాలు ఇవే

అమరావతి : పర్యాటకుల కోసం అతి పెద్ద క్రూయిజ్ నౌక సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏడాది జూన్, జూలై నెలల్లో చెన్నై %-% విశాఖ %-% పుదుచ్చేరి మధ్య కార్డెల్లా క్రూయిజ్ నౌకను నడుపనున్నారు. బుధవారం విశాఖలో నిర్వహించిన ట్రావెల్ ఏజెంట్ల సమావేశంలో నిర్వాహకులు కార్డెల్లా క్రూయిజ్ నౌక ప్రయాణ వివరాలు వెల్లడించారు. మూడు సర్వీసుల్లో భాగంగా తొలిసారి జూన్ 30న చెన్నైలో బయలుదేరి జులై 2న విశాఖ చేరుతుందని, అదే రోజు అక్కడ నుంచి బయలుదేరి 4న పుదుచ్చేరి వెళుతుందని చెప్పారు. 4న పుదుచ్చేరిలో బయలుదేరి 5న చెన్నైకి చేరుతుందని చెప్పారు. రెండో సర్వీసుగా జూలై 7న చెన్నైలో బయలుదేరి 9న విశాఖకు, 11న పుదుచ్చేరి, అక్కడ నుంచి 12న చెన్నైకి వెళ్తుందని తెలిపారు. మూడో సర్వీసుగా జులై 14న చెన్నైలో బయలుదేరి 16న విశాఖకు, అక్కడ నుంచి 18న పుదుచ్చేరి చేరుకుని, 19న చెన్నైకి చేరుతుందని వెల్లడించారు. అతి పెద్ద క్రూయిజ్ నౌకలో ప్రయాణం చేసేందుకు అనేక మంది పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. ఇంతకు ముందు విశాఖ తీరానికి చేరుకున్న క్రూయిజ్ నౌకను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చిన సంగతి తెలిసిందే. పర్యాటకుల ఆసక్తి నేపథ్యంలో క్రూయిజ్ నౌకను నిర్వహకులు అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

## బీఆర్ఎస్ పింక్ బుక్.. అంతకంత చెల్లిస్తారు కవిత హెచ్చరిక

మొదటి పేజి తరువాయి



తాజాగా బీఆర్ఎస్ మహిళా నేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత పింక్ బుక్ రాస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపుల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలను రక్షించుకునేందుకు తాము పింక్ బుక్ రాస్తామని ఎమ్మెల్సీ కవిత తాజాగా ప్రకటించారు. తన అనుచరుడు మనోజ్ రెడ్డిపై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని, అదేవిధంగా చాలా మంది బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫేస్ బుక్, ఇన్ స్టా, యూట్యూబ్ మీడియా అంటే భయం పట్టుకుందని, తమ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు ఏ పోస్టు పెట్టినా తెల్లారేసరికి అరెస్టులు చేస్తున్నారని కవిత మండిపడ్డారు. ఈ పరిస్థితిని చూసి తాము కూడా పింక్ బుక్ రాస్తామని, అంతకంతకు తిరిగి చెల్లిస్తామని స్పష్టం చేశారు. కవిత మాటలను విన్న బీఆర్ఎస్ కార్యకర్తలు సమావేశంలో చప్పట్లతో తమ హర్షం వ్యక్తం చేశారు. మొత్తానికి కవిత పింక్ బుక్ అనే సరికి అంతా నారా లోకేశ్ రెడ్ బుక్ ప్రస్తావన తెస్తున్నారు. అదీ లోకేశ్ రెడ్ బుక్ లో పేరున్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు జరిగిన రోజే కవిత ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వంశీ ఎమ్మెల్యేగా ఉండగా, ప్రస్తుత సీఎం చంద్రబాబుతోపాటు లోకేశ్, ఆయన తల్లి భువనేశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే అభియోగాలు ఉన్నాయి. దీంతోనే ఆయన పేరు రెడ్ బుక్ లో రాసుకున్నానని లోకేశ్ గతంలో ప్రకటించారు. కార్యకర్తలకు రక్షణగా తన రెడ్ బుక్ ఉంటుందని లోకేశ్ పదేపదే చెప్పేవారు. ఇప్పుడు కవిత కూడా కార్యకర్తల కోసమే పింక్ బుక్ రాస్తామని చెప్పడం బీఆర్ఎస్ శ్రేణులను ఆకట్టుకుంటుందని అంటున్నారు. ఇక లోకేశ్ రెడ్ బుక్ రాసినట్లు తాము కూడా పుస్తకాలు రాస్తామని వైసీపీ, బీఆర్ఎస్ నేతలు గతంలో ప్రకటించారు. వైసీపీ అధినేత జగన్ ఒకసారి గుడ్ బుక్ రాస్తామని చెప్పగా, మరోసారి కార్యకర్తలు రెడ్ బుక్ రాసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వైసీపీకి చెందిన మాజీ మంత్రి అంబటి రాంబాబు గ్రీన్ బుక్ రాస్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బ్లాక్ బుక్ రాస్తామన్నారు. ఇలా నేతలు ఎవరికి వారు పుస్తకాలు రాస్తామని చెప్పినా.. తాజాగా కవిత చేసిన ప్రకటనే ఎక్కువ ఇంపాక్ట్ చూపుతుందని విశ్లేషిస్తున్నారు.

# ‘తల్లికి వందనం’అమలు పై తాజా నిర్ణయం - అర్హతలు ఖరారు..!!

మొదటి పేజి తరువాయి






అందులో భాగంగా తల్లికి వందనం, రైతుల కు అమలు చేయాల్సిన అన్నదాత సుఖీభవ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సంక్షేమం - కేటాయింపులు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పెండింగ్ హామీల అమలు దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రానున్న ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానున్న కొత్త ఆర్థిక సంవత్సరం లో ఈ పథకాలు అమలుకు నిర్ణయించారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం మే నెల నుంచి మూడు విడతల్లో చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇందు కోసం పీఎం కిసన్ పథకం తరహాలో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన ఒక నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే అధికారులు ఈ పథకం నిర్వహణ భారం.. తీసుకోవాల్సిన చర్యల పైన ప్రభు త్వానికి నివేదిక సమర్పించారు. నిబంధనలు ఖరారు ఇక, కీలమైన అమ్మఒడి పథకం అమలు పైన తాజాగా కసరత్తు మొదలైంది. ఈ ఏడాది జూన్ లో విద్యా సంవత్సరం ప్రారంభం సమయంలో ఈ పథకం కింద అర్హులైన తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనుంది. 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఇందులో ప్రాథమికంగా 69.16లక్షల మంది ఈ పథకానికి అర్హులుగా విద్యాశాఖ లెక్క తేల్చింది. ఇక, ఈ పథకం అమలు కోసం దాదాపు రూ 10,300 కోట్లు అవసరమని అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఈ మేరకు ప్రస్తుత బడ్జెట్ తయారీ లో ప్రతిపాదనలు చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఒకే విడతలో అమ్మఒడి పథకం కింద జూన్ లో నిధులు విడుదలకు సూత్ర ప్రాయంగా నిర్ణయించారు. పథకాలకు నిధులు తల్లికి వందనం పథకం అమలు కోసం విద్యార్థులకు 75 శాతం హాజరు నిబంధన కొనసాగనుంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపు లు చేయడం సర్కారుకు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారుల కు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసారు. దీంతో, మహిళలు - రైతులకు ఇచ్చిన హామీలకు ఈ బడ్జెట్ లో చేసే కేటాయింపులు ఏంటనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. అయితే, ప్రతీ మహిళకు నెలకు రూ 1500 ఇస్తామని ఇచ్చిన హామీ అమలు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది బడ్జెట్ లో స్పష్టత రానుంది.

# హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి..

మొదటి పేజి తరువాయి



మైక్రోసాఫ్ట్ విస్తరణ ద్వారా తెలంగాణలోని యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లో తమ క్యాంపస్ ను విస్తరించింది. గచ్చిబౌలిలో 1.1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో కొత్త భవనం నిర్మించింది. ఇందులో 2,500 మంది ఉద్యోగులకు సరిపడే సదుపాయాలుంటాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గురువారం మైక్రోసాఫ్ట్ కొత్త భవనం ప్రారంభించారు. అనంతరం క్యాంపస్ అంతా తిరిగి పరిశీలించారు సీఎం రేవంత్. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ మరో కొత్త క్యాంపస్‌ను ప్రారంభించుకోవడం గర్వంగా ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందన్నారు. హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్‌ను మైక్రోసాఫ్ట్ క్రియేట్ చేసిందన్నారు సీఎం. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ మరో కీలక నిర్ణయం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శిక్షణను అందించేందుకు మూడు కొత్త ప్రోగ్రాంలను ప్రకటించింది. ADVANTA(I)GE TELANGANA ప్రోగ్రాం పేరిట మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ కోర్సును పరిచయం చేసేందుకు ఏఐఫౌండేషన్స్ అకాడమీ ప్రారంభిస్తోంది. దీంతో దాదాపు 50 వేల మందికి విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. ఏఐ ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. రాష్ట్రమంతటా 20,000 మంది పరిశ్రమల నిపుణులకు నైపుణ్యాలను నేర్పిస్తుంది. ఏఐ-గవర్న్ ఇనీషియేటివ్ పేరుతో రాష్ట్రంలోని దాదాపు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాలలో శిక్షణ ఇస్తుంది. తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్థాపించనుంది. ఏఐ నాలెడ్జ్ హబ్‌తో పాటు ఏఐ అభివృద్ధికి క్లౌడ్-ఆధారిత మౌలిక సదుపాయాలు ఇందులో ఉంటాయి. రాష్ట్రంలో వేలాది మంది ఉద్యోగులకు ఉపయోగపడేలా రీసేర్చ్, కేస్ స్టడీస్, ఉత్తమ పరిశోధన పద్ధతులు అందుబాటులో ఉంచుతుంది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్లలో తన పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. రాబోయే సంవత్సరాల్లో వీటికి అదనంగా రూ. 15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. దీంతో హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌కు అతిపెద్ద డేటా హబ్‌గా అవతరించనుంది. ఈ ప్రణాళికలకు సంబంధించి మైక్రోసాఫ్ట్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైక్రోసాఫ్ట్ ప్రతినిధులను అభినందించారు.

# ముప్పయ్యేళ్ళు...జగన్ నయా వ్యూహం !

మొదటి పేజి తరువాయి



ఓటమిని భరించలేని పరిస్థితిగా ఉంటోంది. / ఈ నేపథ్యంలో క్యాడర్ కి ధైర్యం చెప్పి ఆత్మ స్థైర్యం కలిగించే విధంగా పార్టీ అధినాయకత్వం ఉండాలంటే కొత్త వ్యూహాన్ని రూపొందించాలి. వైసీపీ అధినేత జగన్ అదే ఇపుడు చేస్తున్నారు. ఆయన జగన్ 2.0 అన్నారు అది ఒక ఉత్ప్రేరకం పార్టీకి. ఆ 2.0 రంగు రుచి వాసన క్యాడర్ కి తెలియకపోయినా అదేదో బాగానే ఉంటుందని అనుకుంటున్నారు. అలా నిబ్బరంగా చెబుతోంది అధినాయకత్వం. గత పాలనలో ప్రజలకు ఎంతో చేశామని ఈసారి అధికారం వస్తే కార్యకర్తలకే పెద్ద పీట అని జగన్ నమ్మకంగా హామీ ఇస్తున్నారు. మరో నాలుగేళ్ళ పాటు కష్టపడితే మనదే అధికారం అని కూడా చెబుతున్నారు. కూటమి పాలన మీద జనాలకు వ్యతిరేకత అపుడే వచ్చిందని అందువల్ల గెలిచేది వైసీపీయే ఇది రాసి పెట్టుకోండని కూడా భరోసా ఇస్తున్నారు. వీటితో పాటు మరో ముఖ్యమైన ప్రకటన జగన్ తరచుగా ఇటీవల చేస్తున్నారు. మరో ముప్పయ్యేళ్ళ పాటు వైసీపీ అధికారంలో ఉంటుందని. తాను కూడా ఇక్కడ నుంచి మరో మూడు దశాబ్దాల పాటు రాజకీయం చేస్తాను అని. ఇది కూడా పార్టీ క్యాడర్ లో ఉత్సాహం పెంచి కార్యోన్ముఖులను చేయడానికే అంటున్నారు. జగన్ ముప్పయ్యేళ్ళు పార్టీకి సారథిగా ఉంటూ నడుపుతాను అంటే ఇక అనేక సందేహాలు కొట్టుకుని పోయినట్లే. ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నట్లుగా వైసీపీ మూతపడిపోదని పక్కా క్లారిటీ వస్తోంది. అంతే కాదు జగన్ లీడర్ గా నిలబడి పోరాడితే ఆ పార్టీలో తామూ ఉంటూ తమదైన రాజకీయం ఎవరి స్థాయిలో వారు చేయవచ్చు అన్నది క్యాడర్ కి నిఖార్సుగా వెళ్తున్న సందేశం. ఈ సందేశం ఇచ్చేందుకే జగన్ ముప్పయ్యేళ్ళు అని అంటున్నారు. జగన్ వయసు దృష్ట్యా ఆయన ఈ ప్రకటన చేయడం కూడా సబబు. ఆయన రాజకీయాల్లో చూస్తే యువ నేతగానే ఉన్నారు. మరిన్ని ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొనే అవకాశం ఉన్నవారు. వైసీపీకి ఓటములు వచ్చినా తట్టుకుని పార్టీని నడిపించే సత్తా ఉన్న వారు జగన్. ఆయనకు అంగబలం ఉంది, అర్ధ బలం ఉంది వయసు కూడా ఉంది. ఇక పార్టీని తాను మరిన్ని దశాబ్దాలు ధీటుగా నడిపిస్తాను అని స్పష్టంగా జగన్ చెబుతున్న తీరులోనే ఒక వ్యూహం ఉంది. దాంతో జంపింగ్ చేసేవారు చేసినా క్యాడర్ అయితే డీలా పడదు. తాము నమ్ముకున్న పార్టీలోనే ఉంటూ జెండాకు జేజేలు పలుకుతూ ఉంటుంది. వైసీపీ అధినాయకత్వానికి అదే కావాల్సింది. క్యాడర్ గట్టిగా నిలబడితే ట్టిగా నిలీడర్లు వస్తూనే ఉంటారు. ఇక జనంలో మార్పు వచ్చి వైసీపీ వైపు మొగ్గితే అధికారమూ దక్కుతుంది. అందుకే తాను ఒక్క ఘోరమైన ఓటమితో కాడె వదిలేసే రకం కాదని బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. రానున్న ముప్పయ్యేళ్ళూ వైసీపీకి స్వర్ణ శకం అని కూడా భవిష్యత్తు వాణి వినిపిస్తున్నారు. మొత్తానికి వైసీపీ నయా వ్యూహంతో ఫ్యాన్ ని గిర్రున తిప్పాలని చూస్తోంది. క్యాడర్ ని పరుగులు తీయించాలని ఆశిస్తోంది.

## తెలంగాణలో మళ్లీ కులగణన సర్వే.. ప్రత్యేకంగా వారి కోసం మాత్రమే..

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో సమగ్ర కులగణన సర్వే రిపోర్ట్‌పై చేసిన ప్రకటనపై అటు ప్రతిపక్షాలు.. ఇటు బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నాయి. దీంతోపాటు.. మాటల యుద్ధం కూడా కొనసాగుతోంది.. కులగణన సర్వే రిపోర్ట్ చరిత్రాత్మకమని ఈ సర్వే ద్వారా దేశానికి తెలంగాణ రోల్ మోడల్ అవుతుందని ఆశించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సర్వేలో బీసీల జనాభా గణనీయంగా తగ్గడంపై బీసీ సంఘాల నుంచి అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ తరుణంలో రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది.. తెలంగాణలో మళ్లీ కులగణన సర్వే చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. 3.1 శాతం మంది కుల గణన సర్వేలో పాల్గొనలేదని.. వారి కోసం మళ్లీ సర్వే చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుండి 28 వరకు కులగణన రీ సర్వే చేపట్టనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్లు ఆన్‌లైన్, టోల్ ఫ్రీ నంబర్ లేదా మండల కార్యాలయానికి వెళ్లి తమ వివరాలు ఇవ్వొచ్చని భట్టి తెలిపారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో కులగణన సర్వే లెక్కలు వెల్లడించాం.. దీనిపై సభలో చర్చ కూడా జరిగిందని భట్టి విక్రమార్క తెలిపారు. ఎంతో సహేతుకంగా సర్వే నిర్వహించి గణాంకాలు వెల్లడించామన్నారు. 3.1 శాతం ఇళ్లలో సర్వే నిర్వహించలేదని సభలోనే చెప్పామని.. కొందరు ఉద్దేశపూర్వకంగానే వివరాలు వెల్లడించలేదని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ సహా పలువురు నేతలు సర్వేకు సహకరించలేదన్నారు. ఇప్పుడు మళ్లీ వారే రీసర్వే చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. మిగిలిపోయిన 3.1 శాతం మంది కోసం.. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు అవకాశం ఇస్తామని.. మూడు మార్గాల ద్వారా సర్వేకు వివరాలు ఇవ్వొచ్చని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### వల్లభనేని వంశీ లాంటి

## మరో నాలుగు మృగాలను కూడా అరెస్ట్ చేయాలి

### : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



అమరావతి : వైసీపీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పోలీసులు అరెస్ట్ చేయడం ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తోంది. హైదరాబాద్ లో వంశీని అదుపులోకి తీసుకున్న పోలీసులు విజయవాడకు తీసుకొస్తున్నారు. ప్రస్తుతం పోలీసుల వాహన శ్రేణి నందిగామ వరకు వచ్చింది. మరో అరగంటలో వీరు విజయవాడకు చేరుకుంటారు. వంశీ అరెస్ట్ నేపథ్యంలో గన్నవరంలో భద్రత కట్టుదిట్టం చేశారు. పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. మరోవైపు, వంశీ అరెస్ట్ అంశంపై టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వంశీ మనిషి కాదని, ఆయన ఒక మృగమని అన్నారు. వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే చంపేసేవారని... ఇక్కడ కాబట్టి బతికిపోయాడని చెప్పారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే వ్యక్తి వంశీ అని అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసేందుకు వెళ్లిన సమయంలో కూడా వంశీ డ్రామాలు ఆడాడని... డ్రెస్ మార్చుకుంటానని లోపలకు వెళ్లి ఫోన్లు చేసి, అల్లర్లకు పాల్పడాలని అనుచరులకు చెప్పాడని సోమిరెడ్డి మండిపడ్డారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేశారని, కార్లు తగులబెట్టారని, మనుషులను చంపేందుకు కూడా యత్నించారని అన్నారు. కేసు పెట్టిన కంప్యూటర్ ఆపరేటర్ ని భయపెట్టాడని చెప్పారు. వంశీ బతుకు ఇప్పుడు బయటపడిందని అన్నారు. ఇలాంటి వారిని శిక్షిస్తేనే సమాజానికి మంచిదని అన్నారు. వంశీతో పాటు మరో నాలుగు మృగాలను కూడా అరెస్ట్ చేయాలని చెప్పారు.

### ఏపీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో మురిగిపోయిన

## రూ.2,378 కోట్ల గృహ నిర్మాణ నిధులు

తమ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు గృహ నిర్మాణాలపై కేంద్రం రూ.20,726 కోట్లు రాష్ట్రానికి కేటాయిస్తే, ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోకపోవడమే కాకుండా ఇళ్లను సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు రూ.2,378 కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయాయన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 2018 లో ఆవాస్ సర్వే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి పీఎం గ్రామీణ్ - 1.0 క్రింద 3,18,987 మంది లబ్దిదారులను గుర్తించి కేంద్ర వెబ్ సెట్ లో ఫీడ్ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని అంతా వక్రీకరిస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రవర్తించడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు.

అర్హులు అందరికీ శాశ్వత గృహ వసతి

ఐదేళ్లలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహ వసతి కల్పించాలనే దృఢనిశ్చయంతో తమ ప్రభుత్వం ఉందని చెప్పారు. పీఎం గ్రామీణ్- 1.0 పథకం వాస్తవానికి ఈ ఆర్థిక సంవత్సరాంతానికి పూర్తి కావాల్సి ఉందని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ఆ పథకాన్ని 2025 డిశంబరు వరకూ పొడిగించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద తమ ప్రభుత్వం 1.15 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 7.35 లక్షల గృహాల్లో 1.50 లక్షల గృహాలను ఈ జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా పీఎం గ్రామీణ్ - 2.0 పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం క్రింద లబ్దిదారులను గుర్తించే సర్వే ఇప్పటికే మొదలైందని, ఇప్పటి వరకూ 11,600 లబ్దిదారులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద కేంద్రం నుండి దాదాపు 5 లక్షల గృహాలను మంజూరు చేయించుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ పథకం క్రింద 50 వేల గృహాలను మంజూరు చేయడం జరిగిందని, ఈ మార్చి నెలాఖరు నాటికి మరో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయించుకోవాలనే లక్ష్యంతో లబ్దిదారులు గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

## శ్రీ అమరావతి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీమతి సాయి కుమారి,సీనియర్ మేస్త్రి నరసమ్మ సత్కారం



విజయవాడ: (శుభోదయం న్యూస్) : జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా శ్రీ అమరావతి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక 27 వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీమతి సాయి కుమారి,సీనియర్ మేస్త్రి నరసమ్మ ను ఘనంగా సత్కరించారు,ఈ సందర్భముగా శ్రీ అమరావతి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బండారు వేంకటేశ్వర రావు మాట్లాడుతూ మహిళలను గౌరవించడం మంచి సాంప్రదాయం అని,సమాజం లో మహిళల ప్రాధాన్యత ప్రముఖమైనదని అన్నారు,ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ వాకర్స్ అదనపు కార్యదర్శి కె యస్ ఆర్ ఆంజనేయులు (రాము),డిప్యూటీ గవర్నర్ , ఏ పి జె కలాం స్టార్ వాకర్స్ అధ్యక్షులుసయ్యద్ జాఫర్,ఈర్ల విజయలక్ష్మి, కగ్గా శ్రీనివాస్,రామిసెట్టి సుధాకర్,బండారు వంశీ,బి ఆర్ టి యస్ వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు పోతుల విల్సన్ రాజు,నాగేశ్వరరావు,కోటేశ్వరరావు,రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి ప్రతిరూపం ఎమ్మెల్యే గళ్ళా మాధవి

### జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవిని ఘనంగా సన్మానించిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



గుంటూరు (శుభోదయం న్యూస్) : రాజకీయ రంగంలో అడుగుపెట్టిన అనతికాలంలోనే ప్రజా నాయకురాలిగా మన్ననలు పొందుతున్న పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి గళ్ళా మాధవి మహిళా శక్తికి ప్రతిరూపంగా నిలిచారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. స్వాతంత్ర సమరయోధురాలు, మహిళల హక్కులకై పోరాడిన భారతదేశ తొలి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు 146 వ జయంతి మరియు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీనివాసరావుతోటలో గళ్ళా మాధవిని అయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకీ పెరిగిపోతున్న పోటీ ప్రపంచంలో పురుషులతో పాటూ మహిళలూ అన్ని రంగాల్లో రాణిస్తుండటం శుభపరిణామమన్నారు. తమ అసాధారణ ప్రతిభతో స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహిళలను సత్కరించి ప్రోత్సహించటం సమాజంలోని ప్రతీ ఒక్కరి బాధ్యతన్నారు. ఆడ , మగ అన్న భేదం లేకుండా అందరూ సమానమేనన్న భావన అందరిలో రావాలని అభిలాషించారు. మహిళల హక్కుల సాధన , సాధికారత కోసం పోరాడిన సరోజినీ నాయుడు స్ఫూర్తితో మహిళలు తమ తమ రంగాల్లో రాణించాలని ఆళ్ళ హరి కోరారు. కార్యక్రమంలో రెల్లి రాష్ట్ర నేత సోమి ఉదయ్ కుమార్ , జనసేన నగర ఉపాధక్షురాలు కటకంశెట్టి విజయలక్ష్మి , నగర కార్యదర్శి మెహబూబ్ బాషా , సాయి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : వారంతా 2009- 10 వరకు చదువుకున్న బాల్య స్నేహితులు. తమ మిత్రుడు మృతి చెందాడని తెలుసుకుని వారి కుటుంబానికి అండగా నిలవాలని నిశ్చయించుకున్నారు.స్థానిక సెయింట్ జోసెఫ్స్ ఉన్నత పాఠశాలలో 2009-10 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మృతి చెందిన తమ తోటి మిత్రుడి కుంటుంబానికి రూ 60 వేలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి బాసటగా నిలిచారు. స్థానికంగా నివాసముంటున్న స్నేహితుడు అనుముల అజయ్ కుమార్ ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందాడు. మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయంగా గురువారం మృతుని సోదరుడు నవీన్ అకౌంట్ కు తపాలా కార్యాలయంలో రూ.60 వేలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు. భవిష్యత్తులో స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. స్నేహానికి మించిన బంధం లేదని నిరూపిస్తూ స్నేహితుని కుటుంబానికి అండగా ఉండి మానవత్వం చాటిన పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## కేంద్రమంత్రి నుంచి రక్షక్ అవార్డు అందుకున్న వై ఆర్ ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి

### - అధిక ఉష్ణోగ్రత మిశ్రమంలో అవార్డు





రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : ఏరో స్పేస్ అప్లికేషన్స్ లో కోసం అధిక ఉష్ణోగ్రత మిశ్రమంలో ధాతువు కనుగొన్న క్రమంలో నాటి వై ఆర్ ఎస్ స్కూల్ పూర్వ విద్యార్థి రిథిరాం గురువారం కర్ణాటకలోని బెంగుళూరులలో జరిగిన బ్రిడ్జిలు కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ నుంచి రక్షక్ అవార్డు అందుకున్నాడు. దామచర్ల మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన రిథిరాం ఇక్కడి గిరిజన బాలుర సంక్షేమ హాస్టల్లో ఉండి 2009లో స్థానిక వై ఆర్ ఎస్ స్కూల్ లో పదో తరగతి వరకు విద్యాభ్యాసం చేశాడు. నూజివీడులో ట్రిపుల్ ఐటీ అనంతరం ఖరగ్ పూర్లో మెటలాజికల్ లో ఎంటెక్ చదివారు. ప్రస్తుతం హైదరాబాదులోని మిథానిలో రక్షణ ఉత్పాదక రంగంలో డిప్యూటీ మేనేజర్ గా వ్యవహరిస్తున్నారు. ప్రధాని మోది ఇచ్చిన మేకిన్ ఇండియా పిలుపులో భాగంగా నలుగురు సభ్యుల టీంలో ఒకడైన రిథిరాం భారతదేశ రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించే ఏరో స్పేస్ విభాగంలో వినియోగించే అధిక ఉష్ణోగ్రత మిశ్రమ ధాతువు కనుగొని రక్షక్ అవార్డును వరించాడు. వృత్తిపట్ల అంకితభావం, నైపుణ్యం ప్రదర్శించి కేంద్ర రక్షక్ అవార్డు గ్రహీత పూర్వ విద్యార్థి రథిరాంను ఈ సందర్భంగా పాఠశాల అద్యాపక బృందం, సిబ్బంది అభినందించారు.



## లింగనేనిదొడ్డి రోడ్డుకి తాత్కాలిక మరమ్మతులు...





తుగ్గలి,మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరోధిలోని బొంది మడుగుల గ్రామం నుండి లింగనేని దొడ్డి గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా ఉండడంతో బొంది మడుగుల గ్రామం నుంచి లింగనేని దొడ్డి రైల్వే స్టేషన్ కి వెళ్లేందుకు రాక పోకలకు వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడంతో బొందిమడుగుల గ్రామ పంచాయతీ సర్పంచ్ చౌడప్ప దృష్టికి తెలియజేయడంతో స్పందించిన గ్రామ సర్పంచ్ చౌడప్ప, సర్పంచ్ సలహాదారులు ఎస్. ప్రతాప్ యాదవ్ లు స్పందించి పత్తికొండ శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బొంది మడుగుల, లింగనేని దొడ్డి గ్రామాలకు వెళ్లే మార్గంలోని గుంతలకు కల్వర్ట్ లు రీప్లేస్ చేయించి మట్టి తోలించి వాహనదారులు ఇరువురు గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించడం జరిగిందని, అదే విధంగా రాబోయే రోజుల్లో బొంది మడుగుల గ్రామం నుంచి లింగనేని దొడ్డి గ్రామాలకు రోడ్డు మార్గం వేయించేందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని పత్తికొండ ఎమ్మెల్యే కేయి శ్యామ్ కుమార్ తెలియజేశారని గ్రామ సర్పంచ్ సలహాదారులు సలీంద్ర ప్రతాప్ యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్ వీరేంద్ర, వినోద్, సుధాకర్, వెంకటేష్, ఖాసీం, మహానంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం



యాడికి ఫిబ్రవరి 13 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలచే కేక్ కటింగ్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1879 ఫిబ్రవరి



13 న సరోజిని నాయుడు జన్మించారని గుర్తు చేసుకున్నారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా మనం జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని, ఆమె ప్రతిభావంతులైన జాతీయ నాయకురాలు, స్వాతంత్ర్య సమరయోధురాలు మరియు ప్రముఖ కవయిత్రి. ఆమెను 'భారతదేశ నైటింగేల్' మరియు 'భారత కోకిల' అని పిలుస్తారు. ఆమె జన్మదినోత్సవాన్ని భారతీయ మహిళలు మరియు జీవితంలోని ప్రతి రంగంలో దేశానికి వారు చేసిన కృషిని స్మరించుకోవడానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం యాడికి వాసవి సేవా సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## వైసిపి కార్యకర్తను పరామర్శించి రూ.20000/- ఆర్థిక సహాయం చేసిన వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్) : పామూరు పట్టణానికి చెందిన వైసీపీ కార్యకర్త షేక్ రసూల్ కిడ్నీ మరియు లివర్ సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని గురువారం వారి ఇంటికి వెళ్లి అతనిని పరామర్శించి రూ. 20000/- ఆర్థిక సహాయం చేసి మంచి మనస్సు చాటుకున్న కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ సందర్భంగా ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితుల గురించి అతని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, వైస్ సర్పంచ్ యాదల సాయి కిరణ్, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ షైక్ చాంద్ బాషా, మైనారిటీ సెల్ అధ్యక్షులు షైక్ గయాజ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు



శ్రీరామ శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, షైక్ కాలేషా, ఆవుల భాస్కర్ రెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి,మద్దెల హరీష్, ఎలిక అచ్చయ్య,షైక్ రసూల్,మద్దెల నవీన్,చింతలపూడి మల్లికార్జున రెడ్డి, సిటీజన్ నాయబ్ రసూల్,మితికాల వెంకట్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఫ్యామిలీ రెస్టారెంట్ ను సందర్శించిన ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : పామూరు మండలం బోట్లగూడూరు ఎంపీటీసి పోలినేని శ్రీనివాసులు ఇటీవల నూతంగా సూర్య ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం మర్యాద పూర్వకంగా కలిసి రెస్టారెంట్ నుకనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సందర్శించారు .ఈ సందర్భంగా అభినందనలు తెలియజేసి వ్యాపారంబాగా వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, మైనారిటీ సెల్ అధ్యక్షులు షైక్ గయాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ శ్రీనివాసులు,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, షైక్ కాలేషా,ఆవుల భాస్కర్ రెడ్డి, పేరం కొండారెడ్డి, పల్లపు వెంగాళరావు, వార్డు మెంబెర్ తలుపుల సుశీల,తలుపుల మాల్యాద్రి, ఆవుల రామకృష్ణ,మేళంగి దావీదు, ఎర్రసింగు రమేష్, ఆవుల నవీన్, తలుపుల కిరణ్,ఉపసర్పంచ్ గుంజి రవీంద్ర, సంకె నవీన్, దుద్దికూరి నరేష్,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రిరాజు, మితికాల వెంకట్, ఈర్ల శ్రీను, మడతల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్లపాడులో జరిగిన "రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య" నమోదు కార్యక్రమం!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పొందూరు గ్రామంలో 'రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య' నమోదు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సదస్సుకు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి జి స్వర్ణలత సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం పొలం ఉన్న రైతులకు గుర్తింపు సంఖ్య ఉన్న కార్డులను ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ప్రతి రైతు వ్యవసాయ సహాయకుల ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. టంగుటూరు మండలంలో 5,300 మంది రైతులు పీఎం కిసాన్ లబ్ధిదారులు ఉన్నారని వారందరూ ఈనెల (ఫిబ్రవరి) 25 నాటికి తమ గుర్తింపు సంఖ్య కొరకు పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. అలా నమోదు కాని రైతులకు పీఎం కిసాన్ డబ్బులు రావని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలలైన (పీఎం కిసాన్, విత్తనాలు, యంత్ర పరికరాలు వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే ఏ లబ్ధి) రైతులకు రావాలంటే ఈ గుర్తింపు సంఖ్య తప్పనిసరన్నారు. పొలం ఉన్న ప్రతి రైతు ఈ గుర్తింపు సంఖ్య కొరకు తమ పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, ఆధార్ అనుసంధానమైన ఫోన్ నెంబర్ తీసుకొని తమ గ్రామంలో ఉన్న వ్యవసాయ లేక ఉద్యాన సహాయకులను సంప్రదించి రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఏ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆశీర్వాదం, రైతులు ఈ సదస్సులో పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ శాఖ పథకాలు లబ్ధి పొందాలంటే కచ్చితంగా 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు చేసుకుని ఉండాలి



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, పెదదోర్నాల మండలంలోని చిన్నదోర్నాల గ్రామం లో రైతు విశిష్ఠ గుర్తింపు సంఖ్య నమోదు గు కార్యక్రమం ను మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ తనిఖీ చేయడం జరిగింది.అలాగే వ్యవసాయ శాఖ పథకాలు లబ్ధి పొందాలంటే కచ్చితంగా 11 అంకెల విశిష్ఠ సంఖ్య నమోదు చేసుకొని ఉండాలి. నమోదు కు కావలసిన వివరాలు ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కు అనుసంధానం చేసిన చరవాణి నెంబర్ తీసుకొని మీ రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## ఏపీలోపింఛన్ తీసుకునే వారికి గుడ్ న్యూస్.




నూజివీడు ప్రతినిధి (శుభోదయం న్యూస్) : ఏపీ: పింఛను సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పింఛన్ల పంపిణీ మరింత పారదర్శకంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. కొందరు సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లకుండా పింఛన్ అందిస్తున్నట్టు ఫిర్యాదులు వచ్చాయి ఈ క్రమంలో సచివాలయ సిబ్బంది. ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసేలా మార్గదర్శకాలు జారీ చేశారు. ఇకపై ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్ డబ్బులు పంపిణీ చేయాలనిసచివాలయ ఉద్యోగులకు సూచించారు

# యాడికి శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సమావేశం



యాడికి ఫిబ్రవరి 13 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ )మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లో ఉన్న శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు దేవాదాయ శాఖ అధికారులతో మరియు గ్రామస్తులతో తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో దుర్గాప్రసాద్ ఎమ్మార్వో ప్రతాపరెడ్డి , ఆలయ అర్చకులు హరి స్వామి,మండల టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. మార్చి నెలలో స్వామివారికి నిర్వహించే బ్రహ్మోత్సవాల గురించి ఖర్చుల గురించి ఈ సమావేశంలో మాట్లాడడం జరిగింది.



బ్రహ్మోత్సవాలు నిర్వహించే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, అలాగే ఆలయ ఆదాయ వివరాలను కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఆదాయంలో ఎటువంటి మిగులు లేదని తెలుసుకొని, రూములు బాడుగలు వివరాలు , కౌలుకిచ్చిన పొలాల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది .. కబ్జాకు గురైన స్వామివారి పొలాలను తిరిగి ఆలయానికి అప్పగించాలని ఇందులో ఎంతటి వారు ఉన్న వదిలిపెట్టమని మరోసారి ఈ సందర్భంగా గుర్తు చేశారు.శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి తిరుణాల ఎన్నడూ లేని విధంగా ఘనంగా నిర్వహించాలని ఇన్నేళ్లుగా శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి కి సంబంధించిన 350 ఎకరాలకు సంబంధించిన డబ్బులు ఎక్కడికి వెళ్లాయి అని అడగగా ఎవరి దగ్గర సమాధానం లేదు గుడికి సంబంధించిన రూములకి రుసుములు ఎవరికి చెల్లించారు ఎన్ని రోజులుగా ఆ డబ్బులు ఎక్కడ ఉన్నాయి అని అడగగా ఎవరు నోరు మెదపలేదు ఇలాగైతే రానున్న రోజులలో ఆలయ అభివృద్ధికి డబ్బు లేక చానా ఇబ్బంది పడాల్సి వస్తుంది దాతలు ఉన్నంతకాలమే గుడి రథోత్సవాలు లాంటివి జరుగుతాయి అనే విధంగా జెసి ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు...

## బోగోలు మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..





(శుభోదయంన్యూస్)బిట్రగుంట: బోగోలుమండలం విశ్వనాథరావుపేట కు చెందిన ఎస్ ఆర్ కె ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ గోపిశెట్టి హరిబాబు-ఉమా దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి. హరిబాబు దంపతులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు..ఎమ్మెల్యేను శాలువతో సత్కరించిన గోపిశెట్టి హరిబాబు కుటుంబ సభ్యులు..బోగోలు మండలం మండలం కుమ్మరి వీధికు చెందిన టిడిపి సీనియర్ నేత మేకల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు గురువారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..అనంతరం బోగోలు మండలం కప్పరాలతిప్పలో టిడిపి పార్టీకి చెందిన గోకుల శిరీష అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు గురువారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..బోగోలు మండలం కొవ్వూరు పల్లి గ్రామానికి చెందిన టిడిపి పార్టీకి చెందిన ఖాదర్ బాషా అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు గురువారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఢిల్లీలో కేంద్రక్రీడల మంత్రి మన్సుఖ్ మాండవియా ని కలిసిన ఎంపీ బీకే పార్థసారథి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి



శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో వై. పోతులయ్య (శుభోదయం న్యూస్ ): దేశ రాజధాని ఢిల్లీ లో కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుక్ మాండవి అని ఆయన చాంబర్లో గురువారం హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు కలిసినట్లు హిందూపురం పార్లమెంట్ టిడిపి కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేశారు.ఆంధ్రప్రదేశ్ లో ఈ స్పోర్ట్స్ ను అమలు చేయాలని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి,రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు కేంద్ర క్రీడాశాఖ మంత్రిని కోరారు. అందుకు మంత్రి స్పందించి పరిశీలిస్తామని తెలిపినట్లు తెలిపారు.

## భారతరత్న అంబేద్కర్ భవనా నిర్మాణానికి నిధులు కేటాయించండి మంత్రి సవితమ్మకు వినతి పత్రం సమర్పించిన బహుజన చైతన్య వేదిక



శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్) : భారతరత్న అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించండి మంత్రి సవితమ్మకు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం సమర్పించారు. పెనుకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ కార్యాలయంలో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ బహుజన చైతన్య వేదిక బృందంతో కలిసి మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు సవితమ్మకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ భవనం కోసం 50 సెంట్లు భూమిని పెనుకొండ మండల కేంద్రం నందు కేటాయించిన విషయాన్ని మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకువెళ్లి అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించ వలసిందిగా కోరడమైనది అన్నారు. అందుకు మంత్రి సవితమ్మ స్పందించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి



చంద్రనాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని ముఖ్యంగా దళితులను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చేయడమే టిడిపి లక్ష్యమని కావున గత మూడు నెలలు క్రితమే సాంఘిక సంక్షేమశాఖ మంత్రికి దళితులకు సంబంధించిన వివిధ సంక్షేమ కార్యక్రమాలకు మరియు అంబేద్కర్ భవన నిర్మాణాలకు సంబంధించిన నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగినదని తెలియజేయడం జరిగిందని తెలిపారు. పెనుకొండ మండల కేంద్రం నందు అంబేద్కర్ సర్కిల్ లోగల సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న వాణిజ్య సముదాయ భవనము చాలా పురాతనమైనది కావున నూతన వాణిజ్య సముదాయాన్ని ఏర్పాటుకు అవసరమైన నిధులు కేటాయిస్తానని అందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించి సాంఘిక సంక్షేమ అధికారులతో మాట్లాడాల్సిందిగా బహుజన చైతన్య వేదిక బృందానికి సూచించడం జరిగిందన్నారు.పెనుకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలో ఉన్న వసతులను మెరుగుపరచాలని మంత్రి దృష్టికి తీసుకుపోగా ఎక్కడైతే చాలీచాలని భవనాల్లో రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయో అవసరమైతే అద్దెకు భవనాలు తీసుకొని పిల్లలకు మెరుగైన విద్య అందించాలని అందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగినది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభివృద్ధిపై మంత్రి సవితమ్మ కి ఉన్న ఆలోచనలకు శివరామకృష్ణ మరియు చైతన్య వేదిక బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమనందు బహుజన చైతన్య వేదిక బృందం పెనుగొండ రవికుమార్, బాబు, బిజెపి నాయకులు రామకృష్ణ, రాంపురం రామాంజనేయులు, నారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు తాడిమర్రి మండలంలో పలువురు నేతలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్న శ్రీరామ్



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వైపోతులయ్య (శుభోదయం న్యూస్): ధర్మవరం నియోజకవర్గంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో పని చేసేందుకు పలువురు ముందుకొస్తున్నారు. తాజాగా తాడిమర్రి మండలం మరవపల్లి గ్రామానికి చెందిన పలువురు శ్రీరామ్ సమక్షంలో టీడీపీలో చేరారు. కిషోర్,లక్ష్మి నారాయణ అధ్వరంలో వైసీపీ పార్టీ కి చెందిన 30 కుటుంబాలవారు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో టీడీపీలో చేరారు. వీరందరికీ శ్రీరామ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితో పాటు పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో పని చేయాలన్న ఉద్దేశ్యంతో పార్టీలో చేరినట్టు చెప్పారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేడు అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తోందన్నారు. అందుకే అంతా తెలుగుదేశం పార్టీతో కలిసి పని చేసేందుకు ముందుకొస్తున్నారని అన్నారు.

## మాలపాటి కొండలరావు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన ఇంచార్జి దద్దాల మరియు వైసీపీ నాయకులు



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్) : పిసిపల్లి మండలం మురిగుమ్మి పంచాయతీ వైసీపీ 4 వార్డు మెంబెర్ మాలపాటి లక్ష్మీ కుమారి భర్త మాలపాటి కొండలరావు ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు.. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి అండగా ఆయన భార్య లక్ష్మీ కుమారికి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు రూ. 20000/-, సర్పంచ్ నల్లగంగుల సుబ్బ రత్తమ్మ గారు రూ. 30000/-, సీనియర్ నాయకులు చీమల పెద్ద బ్రహ్మారెడ్డి గారు రూ. 10000/- ఆర్థిక సహాయం చేసి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పెద్దిరెడ్డి ఓకే రెడ్డి,మండల కన్వీనర్ గోపవరపు బోర్రా రెడ్డి,సర్పంచ్ నల్లగంగుల సుబ్బ రత్తమ్మ,చీమల పెద్ద బ్రహ్మారెడ్డి,ఐటి విభాగం అధ్యక్షులు లింగాలదిన్నె నరసింహారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,సోషల్ మీడియా కో-కన్వీనర్ నల్లగంగుల శ్రీను,వల్లెం మాల్యాద్రి,లెక్కల వెంగల్ రెడ్డి,లెక్కల పేరారెడ్డి, శబరికంతారెడ్డి,ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి,వల్లెం రమణారెడ్డి,సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, మితికాల వెంకట్, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంకొండ మేఘన పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన...

ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం చిలక చర్ల గ్రామంలో వైయస్ఆర్సీపీ నాయకుడు బెల్లంకొండ బాదరయ్య కుమార్తె మేఘన పుష్పాలంకరణ వేడుక లో "వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ "పాల్గొని మేఘనను బుధవారం రాత్రి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కు చిలక చర్ల గ్రామ ప్రజలు వైఎస్ఆర్ సీపీ నాయకులు పూలమాలతో శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ శ్రీ గంటా వెంకట రమణారెడ్డి. అల్లు రాంభూపాల్ రెడ్డి,బాదరయ్య ' దోర్నాల మండల మాజీ వైస్ ఎంపీపీ య క్కంటీ వెంకటేశ్వర రెడ్డి' రామిరెడ్డి ,వే న్నా వెంకటేశ్వర్ రెడ్డి' దొందేటి కృష్ణారెడ్డి , వల్లభనేనిపవన్ కుమార్ ,ఒంటేరు నాగేశ్వరావు, చిట్యాల వెంకటేశ్వర్ రెడ్డి , రావి క్రింది రామారావు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డివిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర శుభోదయం న్యూస్: కనిగిరి నియోజకవర్గం పామూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, సూర్య చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు డివి మనోహర్ జన్మదిన వేడుకలు పట్టణంలోని యారవ క్యాంపు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు పట్టణ ముస్లిం నాయకులు ఆర్ఆర్ రఫీ, పత్తు మస్తాన్, షేక్ గౌస్ బాషా, మాచర్ల రెహమాన్, వై అస్లీమ్ లు డివి మనోహర్ కు బొకే అందజేసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ టిడిపి నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథం, అభివృద్ధి, సంక్షేమం డివి మనోహర్ కు పెట్టని కోటలు

యారవ శ్రీనివాసులు బొల్లా నరసింహారావు సయ్యద్ అమీర్ బాబు



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ డివి మనోహర్ అంటే అభివృద్ధికి మారుపేరు అని, సేవకు మారుపేరు అని, విజన్ కు మారుపేరు అని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, జిల్లా టిడిపి కార్యవర్గ సభ్యులు సయ్యద్ అమీర్ బాబు లు అన్నారు.డివి మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిను యారవగురువారం సాయంత్రం స్థానిక యారవ క్యాంపు కార్యాలయము నందు పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ 56వ జన్మదిన వేడుకలు యారవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివి కి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యారవ శ్రీనివాసులు.అభివృద్ధి మంత్రం డివి తంత్రం ఎసయ్యద్ అమీర్ బాబుపామూరు మేజర్ పంచాయతీలో అధునాతనమైన ఏర్పాట్లు చేసి , పట్టణానికి నూతన సొగసులు దిద్దిన డివి మనోహర్ అభినందనీయుడని అన్నారు. డివి లాంటి విజనరీ లీడర్ లు అరుదుగా రాజకీయాల్లో ఉంటారని అన్నారు. నేడు డివి జన్మదినోత్సవ%శీ% సందర్భంగా బొకే అందజేసి డివి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ అమీర్ బాబు. బ్లడ్ అవసరం అంటే గుర్తొచ్చే మొదటి పేరు డి.వి మనోహర్బొల్లానేడు సోషల్ మీడియా ను విపరీతంగా వినియోగిస్తున్నడంవల్ల ఎలాంటి సమాచారం అయినా ఎలాంటి అవసరమైన నిమిషాల్లో అందరికీ చేరవేయగలిగే సౌకర్యం ఉన్నది. అదే గత రోజుల్లో ఎంత పెద్ద సమస్య ఉన్న ఇతరులకు చేరవేయడం గగనం..



అలాంటి రోజుల్లో పామూరు పరిసర ప్రాంతాల్లో ఒక గర్భిణీకి కానీ, ఒక వ్యక్తికి ఆపరేషన్ కి కానీ బ్లడ్ అవసరం అయితే ఎవరికైనా మొదటిగా గుర్తొచ్చే పేరు మనోహర్ అని బొల్లా నరసింహారావు అన్నారు. పామూరు పట్టణంలో ఎన్నో మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, కోటిరెడ్డి, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పాలపర్తి రమణయ్య, కావేరి రసూల్, షేక్ చాంద్ బాషా, ఆర్ఆర్ రఫీ, పత్తు మస్తాన్, డోలా శేషాద్రి, సుభాని, షేక్ గౌస్ బాషా, షేక్ మాచర్ల రెహమాన్, వై అసలీ, సిద్ధవటం తిరుపతయ్య, సరాబు చంద్ర, రాజు, తదితరులు పాల్గొన్నారు

## బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికులకు స్కిల్ వేతనాలు ఇవ్వాలని సిఎన్ఎండి బలరాం నాయక్ కు వినతిపత్రం




గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్, (శుభోదయం న్యూస్) గురువారం రోజున ఆర్ జి 3 ఓసిపి 1 కు విచ్చేసిన సింగరేణి సి ఎన్ ఎం డి బలరాం నాయక్ గారికి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పైబెల్ట్ క్లీనింగ్ కాంటాక్ట్ కార్మికులకు స్కిల్ వేతనాలు ఇవ్వాలని అలాగే ప్రైవేట్ సెక్యూరిటీగాలకు కాకి యూనిఫామ్ ఇవ్వాలని నర్సరీలో పనిచేసే కాంటాక్ట్ కార్మికులకు సీఎం పీఎఫ్ అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీసేయాలని సిఎండి గారిని కోరడం జరిగింది సీఎండీ గారు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో ఆజిత్రి కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ ఉదుత శంకర్ యాదవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ బండా కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## గోదావరిఖని లో సింగరేణి సంస్థకు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసి కార్మికుల పిల్లలను వ్యాపారవేత్తలుగా మార్చాలి

### సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు అమలు చేయాలి సింగరేణి సింఎండి బలరాం గారిని కోరిన మద్దెల దినేష్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) రామగుండం రిజియన్ లో పర్యటిస్తున్న సింగరేణి సింఎండి బలరాం గారిని గురువారం రోజున స్థానిక ఓసిపి 3 కృషి భవన్లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్ర లు కలిసి గోదావరిఖనిలోని పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని బాలరాం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.అనంతరం మద్దెల దినేష్, రేణికుంట్ల నరేంద్ర గార్లు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయలాంటిది అతి పెద్ద మన సింగరేణి సంస్థ, అందులో భాగంగా అర్జీ -1 కూడా పెద్ద డివిజన్ మరియుఇండస్ట్రీయల్ ఏరియా అయినప్పటికీ నిరుద్యోగం మాత్రం గోదావరిఖనిలో విలయ తాండవం చేస్తుందని కావున సింగరేణి సంస్థ ద్వారా అర్జి-1 ఏరియా లో సింగరేణి సంస్థకు అనుబంధంగా అనుబంధం పరిశ్రమలు ఏర్పాటు చేసి మాజి కార్మికుల మరియు ప్రస్తుతం పని చేస్తున్న కార్మికుల, భూనిర్వాసిత పిల్లలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దాలని కొరమన్నారు.అదే విధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా సింగరేణిలో సింగరేణి సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సింగరేణి పాఠశాలలను అప్ గ్రేడ్ చేయాల్సిందని, కావున గోదావరిఖని సింగరేణి సెక్టర్ - 1 పాఠశాల ను పాఠశాలగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.అదే విధంగా ఓపన్ కాస్ట్-3%ఄ%5 భారీ బ్లాస్టింగ్ల తో రోజుమధ్యాహ్నం 03:30 గంటల నుండి 04:00 గంటల వరకు భూకంపాన్ని తలపించేవిధంగా బ్లాస్టింగ్లుజరుగుతున్నసందర్భంగా దుమ్ము ధూళితో రోగాల భారినపడుతున్నామని పొమ్మనలేక పోదుతున్నారని అందులో భాగంగా మా 33వ డివిజన్ ఓసిపి-5 ప్రభావిత డివిజన్ అయినప్పటికి మా డివిజన్ ను సింగరేణి యాజమాన్యమే దత్తత తీసుకుని డివిజన్ లో రోడ్లు, పార్కులు, మంచినీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం,ఓపెన్ జీమ్, మరియు బోరింగ్లు, సోలార్ లైట్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, ఆర్వో వాటర్ ప్లాంట్ల మంజూరు చేసి అభివృద్ధి చేయాలని కార్మికుల కుటుంబాల పక్షాన కోరడం జరిగిందన్నారు.అదే విధంగా సింగరేణి కార్మికుల %ఄ% మాజి కార్మికుల పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ కొలువుల కోసం పోటీ పడుతున్న తరుణంలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి శిక్షణ కేంద్రాలలో ఆర్థికంగా నష్టపోతున్నారని కావున సింగరేణి ఆధ్వర్యంలో గోదావరిఖనిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేసి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉపయోగ పడేవిధంగా చూడాలని వారికి సూచించమన్నారు.అలాగే గోదావరిఖనిలోని హిందూ స్మశాన వాటికను సింగరేణి దత్తత తీసుకోని స్మశానంలో కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అదే విధంగా ఎవరైనా దురుదృష్టవశాత్తు మరణిస్తే సింగరేణి ద్వారనె ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలని కొరమన్నారు.ముఖ్యంగ సింగరేణిలో గత కోనేళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పార్మనెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న వారికి హైపవర్ వేతనాలు అమలు చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లామన్నారు.పై విషయాలను అన్నిటి పై సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను ఒకొక్కటిగా పరిష్కరిస్తామని ముందుగా సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేద్దాం అని హామీ ఇచ్చారాని దినేష్ తెలిపారు.

## గోదావరిఖనిలో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా సంచలన విజయం సాధించినందుకు అభిమానుల సంబరాలు



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) గోదావరిఖని ఊర్వశి థియేటర్ లో మా అభిమాన హీరో విక్టరీ వెంకటేష్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఆంధ్ర తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా 30 రోజులలో 300 కోట్ల రూపాయల కలెక్షన్లు చేసిన సందర్భంగా ఇక్కడ గోదావరిఖని ప్రాంత విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలకుంట రాజేందర్ మరియు వారి సంఘం సభ్యులు ఫ్యాన్స్ అసోసియేషన్ వారు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పాత పెల్లి ఎల్లయ్య బాల రాజ్ కుమార్ విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ సభ్యులు థియేటర్ మేనేజర్ ను మరియు సిబ్బందిని మరియు ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, రాకమల్ల రామస్వామి, చిప్పకుర్తి రాజు, గరిగంటి కుమార్, సిద్ధూ తల్వార్, మేరీ కిషోర్ వారి పారుపెల్లి వెంకటేష్, జూపాక శ్రీకర్, పందిళ్ళ సంతోష్, సంజయ్ తాండే,, దుర్గే తాండే, మాద రమేష్, అనివేనా వేణు, లకు శ్రావణ్ జడల రవి రాంప్రసాద్ అందరి హీరోల అభిమాన సంఘల అధ్యక్షులు ను ఘనంగా సన్మానించి షీల్డ్స్ ను అందజేయడం జరిగింది.

## సంస్కారవంతమైన చదువు భవిష్యత్తుకు పునాది - చేతి రాత నిపుణులు అజాజ్ అహ్మద్




టేక్మాల్ మండలం రిపోర్టర్ కృష్ణ (శుభోదయం న్యూస్)మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చేతిరాత అభివృద్ధి అవగాహనపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్కారవంతమైన చదువు భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని ప్రముఖ చేతి రాత నిపుణులు అజాజ్ అహ్మద్ అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ లలో అద్భుతమైన చేతి రాత అభివృద్ధిపై ప్రముఖ చేతి రాత నిపుణులు అజాజ్ అహ్మద్ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల రాతను మార్చటం కష్టం కావచ్చు కానీ చేతి రాత అందంగా మార్చుకోవడం సులభమని అంతేగాక అందమైన చేతి రాత ద్వారా మనలోని ప్రతిభను మెరుగుపరుచుకోవచ్చని తద్వారా మన భవిష్యత్తును అందంగా మార్చుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. అశోక్ గారి అధ్యక్షతన జరిగిన ఈ చేతి రాత అవగాహనా సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మల్లేశ్వరి, శంకర్, రమేష్, మురళి, సుభాష్, సి. ఆర్. పి. మొగులయ్య, మల్లేశం పాల్గొన్నారు.

## డివిజన్ లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వార్డు అధికారులదే కీలక బాధ్యత

### పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) డివిజన్ లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వార్డు అధికారులదే కీలక భాధ్యతని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం సాయంత్రం వివిధ అంశాలపై సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్ లో



ఆస్తి పన్ను , నల్లా బిల్లులు , లైసెన్స్ ఫీజులు నూరు శాతం వసూలయ్యేలా చూడడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను , అక్రమ కట్టడాల సమాచారం తదితర వివరాలను కూడా సంబందిత అధికారులకు ఎప్పటకప్పుడు వార్డు అధికారులు ఇవ్వాలని అన్నారు. ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షించి మార్చి లోగా నూరు శాతం వసూలు చేయడానికి ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. ఇటీవల జరిగిన సమగ్ర కుటుంబ సర్వే లో హౌస్ లిస్టింగ్ చేసిన ప్రకారం అన్ని కుటుంబాల సమాచారం నిర్ధారించుకోవాలని అన్నారు. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ . ఇ శివానంద్ మాట్లాడుతూ కొత్తగా ఉద్యోగం పొందిన వార్డు అధికారులు ఇతర సాధారణ ఉద్యోగ%శీ% లాగా దీన్ని భావించకుండా ప్రజలకు తద్వారా దేశానికి సేవ చేస్తున్నామనే భావనతో పని చేయాలని అన్నారు.. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఇ ఇ రామన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రైతు సేవ కేంద్రాలలో వివరాలు నమోదు చేయించుకోవాలి...

### మండల వ్యవసాయ అధికారిని నీలవేణి...

దుంబ్రిగుడ ): మండలంలో ఉన్న రైతులు ప్రతి ఒక్కరు వారి వారి యొక్క పూర్తి వివరాలను ఆయా రైతు సేవ కేంద్రాలలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని నీలవేణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండలంలో ఉన్న ప్రతి రైతు ప్రత్యేక గుర్తింపు నంబర్ పొందడానికి రైతులు వారి వారి పట్టా, కాఫీ, ఆధార్ కార్డు, ఆధార్ లింక్ అయిన చరావాని (ఫోన్) నంబర్ మాత్రమే పూర్తి వివరాలతో రైతు సేవ కేంద్రాలలో నమోదు చేయించుకోవాలని ఆమె చెప్పారు. ఈ ప్రత్యేక గుర్తింపు నంబర్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు పొందవచ్చని చెప్పారు. రైతులు నమోదు చేయించుకోవాల్సిన గడువు ఈనెల 25 వరకు ఉంటుందని ఆమె చెప్పారు.

## కష్టంతో కాదు ఇష్టంతో చదివితే బంగారు భవిష్యత్తు...కృష్ణకుమారి...

దుంబ్రిగుడ : కష్టంతో కాదు ఇష్టంతో చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి అన్నారు. మండల కేంద్రం దుంబ్రిగూడ ప్రభుత్వ ఉన్నత బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం ఆమె సందర్శించి విద్యార్థులకు విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ప్రతి విద్యార్థిని విద్యపై దృష్టి సారించి ఉన్నత విద్యను అభ్యసించి ప్రతి విద్యార్థిని నేటి సమాజానికి ఆదర్శం కావాలని చెప్పారు. నేటి సమాజంలో గుర్తింపు పొందాలన్నా విద్యతోనే సాధ్యమన్నారు. విద్యా లేని ది సమాజంలో జాడలేని పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యాపై దృష్టి పెడితే బంగారు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు.

## ప్రజలకు అండగా వైఎస్ఆర్ సీపీ...! వాసుపల్లి ని కలిసిన వైసిపి శ్రేణులు..!

విశాఖపట్నం, దక్షిణ :దక్షిణ నియోజకవర్గ అభివృద్ధిని, ప్రజలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కూటమిపాలన కుంటిపడిందన్నారు. ఆశీలమెట్ట కార్యాలయంలో గురువారం ఉదయం నూతనంగా నియమితులైన విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్,జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్,జిల్లా సెక్రెటరీలు అభిరెడ్డి ఆదివిష్ణు రెడ్డి, గురజారపు రవి పలువురు వైసిపి నాయకులు వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ సాలువా కప్పి పుష్పగుచ్చాలు అందజేశారు. దక్షిణలో వైసిపి నాయకులకు కార్యకర్తలకు అనుబంధ సంఘాలు, పలు పదవి బాధ్యతలు వైఎస్ఆర్సిపి పార్టీ ద్వారా అవకాశం కల్పించిన వాసుపల్లి గణేష్ కుమార్ కి వారంతా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ వారు చేస్తున్న అన్యాయాలు అక్రమాలు బయటికి రాకుండా చంద్రబాబు, లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తున్నారు అన్నారు. ప్రజలు కష్టాలు గాని, తమ మత్స్యకారుల బాధలు కానీ, కార్మిక , రైతు, కర్షక, యువత , మహిళల సమస్యలు కానీ పట్టించుకోని కూటమి పాలన రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందన్నారు. వైయస్సార్సీపి నే మళ్లీ ప్రజలు కోరుకుంటున్నారని, వారికి అండగా నిలుస్తూ ప్రజలకు అందించాల్సిన సంక్షేమ అభివృద్ధి జరిగేలా ప్రజల పక్షాన అండగా ఉంటూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 41 వార్డ్ ఇంచార్జ్ కోడిగుడ్ల శ్రీధర్, 29వ వార్డు ప్రెసిడెంట్ పీతల వాసు, 35 వ వార్డు ప్రెసిడెంట్ కనక రెడ్డి, 31 వార్డు ప్రెసిడెంట్, సౌత్ ఆర్టీఐ అధ్యక్షుడు బాపు ఆనంద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వాసు పల్లి బంగారమ్మ, యూత్ ప్రెసిడెంట్ తాడి రవి తేజ,క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు వాసర్ల సుబ్రమణ్యం( బుజ్జి), సోషల్ మీడియా ప్రెసిడెంట్ బేవర మహేష్, ఎర్నిమాంబ ఆలయ చైర్మన్ లండా రమణ, గనగల్ల రామరాజు, చింతకాయల వాసు, అరుగుల రాజు, నౌశద్, వెల్లంగని శేష గిరి రావు, దుర్గ,తదితరులు పాల్గొన్నారు.

## బొత్స తో వాసుపల్లి భేటీ...! వైయస్సార్ సిపి కి మళ్లీ పూర్వ వైభవం వస్తుంది...!

విశాఖపట్నం,:ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ ను దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ గురువారం ఆయన కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు పలు రాజకీయపరమైన అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్సీపి మళ్లీ పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కార్యకర్తల్లో నాయకుల్లో నూతన ఉత్సాహం తీసుకు వస్తామన్నారు. ఈ మేరకు జిల్లాలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులకు కార్యకర్తలకు అనుబంధ సంఘాల పదవులు అందజేసి గుర్తింపు ఇచ్చామన్నారు. త్వరలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాబోతున్నారన్నారు. 2027 జమిలీ ఎలక్షన్ లో వైఎస్ఆర్సిపి కి ప్రజలంతా పట్టం కడతారన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని అభివృద్ధిని ఓటమి ప్రభుత్వం వెనక్కి నెట్టిందని, దీనిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి అందించిన రామ రాజ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.

## మరోసారి మానవత్వం చాటిన మంత్రి పార్థసారథి

నూజివీడు చాట్రాయి మండలం పర్యటనకు రోడ్డు మార్గంలో వెళుతుండగా నూజివీడు పట్టణ ఎమ్.ఆర్.అప్పారావు కాలనీ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదంలో పడి ఉన్న రావిచర్ల గ్రామానికి చెందిన బి.చిన్నారావు ను పరామర్శించి మెరుగైన వైద్యం కోసం సిబ్బందితో ఆసుపత్రికు తరలించి, దెబ్బ తిన్న చిన్నారావు ద్విచక్ర వాహనాన్ని పూర్తిగా బాగుచేసి ఇంటికి పంపించాలని తెలుగుదేశం నాయకులైన చందుకు ఆదేశించిన రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి

## ఆదర్శ అకాడమీ ఆధ్వర్యంలో కెరీర్ కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటు

రామచంద్రపురం, ::రామచంద్రపురం పట్టణంలో ఆదర్శ అకాడమీ నందు పదవ తరగతి,ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థినీ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కొరకు కెరీర్ కౌన్సిలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం ఉదయం 10 గంటలకు ఆదర్శ అకాడమీ కరస్పాండెంట్ కాటే సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఈ కేంద్రం ప్రారంభించబడింది. ఈ కౌన్సిలింగ్ కేంద్రానికి సుమారు 50 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. 10వ తరగతి, ఇంటరు విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యే వరకు ఈ కౌన్సిలింగ్ కేంద్రం నిరంతరంగా కొనసాగు తుందని ఆదర్శ అకాడమీ ప్రిన్సిపాల్ కాటే సంజీవి తెలిపారు.

## 15న శ్రీ మల్లికార్జునస్కూల్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం

గన్నవరం: గన్నవరం శ్రీ మల్లికార్జున హై స్కూల్లో ఈనెల 15వ తేదిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం. ఎన్. మాధవి లత తెలిపారు. గుండె వ్యాధులకు సంబంధించి సీనియర్ వైద్య నిపుణులు రోగులను పరీక్షించి సలహాలు ఇస్తారన్నారు. ఈసీజీ, స్కానింగ్, రక్త పరీక్షలు వంటి సదుపాయాలు కూడా ఉంటాయన్నారు. ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. రోగులు ముందస్తుగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. అదేవిధంగా కంటి వైద్య శిబిరం కూడా జరుగుతుందన్నారు.గన్నవరం చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చెన్నై టు విశాఖ పుదుచ్చేరి మధ్య క్రూయిజ్ షిప్...! క్రూయిజ్ షిప్ యొక్క టూర్ షెడ్యూల్...!

విశాఖపట్నం:ఈ ఏడాది జూన్, జులై నెలల్లో పర్యాటకుల కోసం చెన్నై- విశాఖ- పుదుచ్చేరి మధ్య కార్డెల్లా క్రూయిజ్ నౌకను నడపనున్నారు.ట్రావెల్ ఏజెంట్ల సమావేశంలో నిర్వాహకులు ఈరోజు వివరాలు వెల్లడించారు. మూడు సర్వీసులు అందుబాటులోకి తెస్తూ టూర్ షెడ్యూల్ ఇచ్చారు.టూర్ లో ముందుగా ఈ ఏడాదే జూన్ 30న చెన్నైలో బయలుదేరి జులై 2న వైజాగ్ చేరుతుంది. జులై 2న విశాఖపట్నం పోర్టు నుంచి బయలుదేరి 4న పుదుచ్చేరి వెళ్తుంది. 4వ తేదీన పుదుచ్చేరిలో బయలుదేరి జూలై 5న చెన్నైకిచేరుతుందని యాజమాన్యం తెలియజేశారు.అలాగే క్రూయిజ్ షిప్ యొక్క టారిఫ్ రేట్లను అతి త్వరలో ప్రెస్ మీట్ పెట్టి మీడియా ద్వారా తెలియజేస్తాం అని యాజమాన్యం తెలియజేశారు.

## నాణ్యమైన విద్యను అందించండి: శాసనసభ్యులు జూలకంటి

### విద్యార్థులతో శాసనసభ్యులు జూలకంటి ముఖాముఖి

( కారంపూడిప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు. గురువారం కారంపూడి మండల పరిధిలోని నరమాలపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాలను ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి కావలసిన సదుపాయాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో పంగులూరి.అంజయ్య, పంగులూరి.పుల్లయ్య, చప్పిడి రాము, మునుగోటి.సత్యం, ఉన్నం లక్ష్మీనారాయణ, గోళ్ల. సురేష్ యాదవ్,కటికల. బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ,బొల్లినేడి శ్రీనివాసరావు, పంగులూరి.లక్ష్మయ్య,కిలారి. పవన్, బొల్లినేడి. హరికృష్ణ, దోర్నాల బ్రహ్మారెడ్డి, నరసింహరెడ్డి,

## పీసా శిక్షణ తరగతులు...

దుంబ్రిగుడ): ఫిబ్రవరి 13 నుంచి 25 వరకు పీసా శిక్షణ తరగతులు మండల కేంద్రంలోని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ఆయా గ్రామాలకు చెందిన అన్ని స్వయం సహాయక సంఘాల నాయకులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, ఎంపీపీ, సెక్రెటరీ సిబ్బంది, నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు పీసా శిక్షణ తరగతులు ఫిబ్రవరి 25 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సరైన పత్రాలు లేని పది వాహనాలకు జరిమానా : ఆర్టీఓ శేషు రెడ్డి

( కారంపూడి(: కూలీల ఆటోలలో అధిక సంఖ్య జనాభాను ఎక్కిస్తే జరిమానా విధించడం జరుగుతుందని మాచర్ల ఆర్టీఓ శేషు రెడ్డి అన్నారు. స్థానిక కారంపూడి పట్టణంలోని వినుకొండ రహదారిలోని సాగర్ మెయిన్ కెనాల్ వద్ద సరైన పత్రాలు లేని.. పది వాహనాలకు గురువారం జరిమాణం విధించడం జరిగిందని శేషు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరు .. తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అలాగే ఇన్సూరెన్స్ ని కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని ప్రత్యేకంగా ఆయన కోరారు. ప్రమాదవశాత్తు .. మరణిస్తే తమపై ఆధారపడిన కుటుంబమైన బతుకుతుందని అయన అన్నారు. రహదారిపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా సూచనలు పాటించాలని అన్నారు. సూచనలు పాటించటం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాచర్ల ఆర్టీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## వందరోజుల కార్యాచరణకు బీజేపీ కసరత్తు




న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ త్వరలో ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోతోంది. అయితే ఇంతలోనే అధిష్టానం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని వివిధ విభాగాలకు ఆదేశాలు జారీ చేసింది. వికసిత్ ఢిల్లీ, ఆయుష్మాన్ భారత్ లాంటి కేంద్ర పథకాల అమలుకు, మురుగునీటి పారుదల, నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రధాన కార్యదర్శి అన్ని శాఖలను కోరారు. ఏదైనా ప్రాజెక్టు లేదా పథకాన్ని మంత్రి మండలికి సమర్పించాలనుకుంటే ముందుగా ఆ శాఖ ముసాయిదా క్యాబినెట్ నోట్‌ను సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఇదేవిధంగా ఐదు లక్షల వరకు ఉచిత చికిత్స అందించే ఆయుష్మాన్ భారత్ పథకం అమలుపై క్యాబినెట్ నోట్ తయారు చేయాలని ఆరోగ్య శాఖను బీజేపీ అధిష్టానం కోరింది. బీజేపీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రారంభించే పథకాలు లేదా ప్రాజెక్టుల కోసం క్యాబినెట్ ముసాయిదా నోట్‌లను సిద్ధం చేయాలని బీజేపీ అన్ని విభాగాల అధిపతులను ఆదేశించింది. ఢిల్లీ ప్రభుత్వ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ) 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, కొత్త ప్రభుత్వానికి అందజేస్తుందని ప్రభుత్వ అధికారులు తెలిపారు. గత ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఢిల్లీలో అమలు చేయని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయడానికి క్యాబినెట్ నోట్ సిద్ధం చేయాలని ఆరోగ్య శాఖను బీజేపీ కోరింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేస్తామని బీజేపీ అగ్ర నేతలు హామీనిచ్చారు. దేశ రాజధానిలోని వివిధ ప్రాంతాల్లో మురుగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలను ప్రధాన కార్యదర్శి కోరారు.

## ఫామ్‌హౌజ్‌కి పోయి 8 ఏళ్లు అవుతోంది: పోచంపల్లి



హైదరాబాద్: ఫామ్‌హౌస్ వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ స్పందించారు. ఫామ్‌హౌస్ తనదేనని.. రమేష్ అనే వ్యక్తికి లీజుకు ఇచ్చానని ఆయన తెలిపారు. అతను ఇంకో వ్యక్తికి లీజుకిచ్చారనే విషయం తనకు తెలియదన్న పోచంపల్లి.. తాను ఫామ్‌హౌస్‌కు వెళ్లి 8 ఏళ్లు అయ్యిందన్నారు. లీజు డాక్యుమెంట్లను పోలీసులకు అందించానని తెలిపారు. ఫామ్‌హౌస్ కోడిపందాల కేసులో దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. ఫామ్‌కు యజమానికిగా ఉన్న ఎమ్మెల్సీ పోచంపల్లికి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. ఈ కేసులో నిందితుడిగా కూడా చేర్చారు. ఈ క్రమంలో నాలుగు రోజుల్లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర శివారు మొయినాబాద్‌లోని తోల్కట్ట గ్రామంలో సర్వే నెంబర్ 165/%ఖ% లో ఎమ్మెల్సీ శ్రీనివాస్‌కు చెందిన ఫామ్‌హౌస్‌లో కోడి పందేల నిర్వహణ తీవ్ర కలకలం రేపింది. కోడి పందాలు ఆడుతున్న వారిని రాజేంద్రనగర్ పోలీసులు పట్టుకున్నారు. కోళ్ల పందాలు నిర్వహిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఫామ్‌హౌస్‌పై దాడిలో మొత్తంగా 64 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఆర్గనైజర్లు భూపతి రాజు, శివకుమార్ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ శ్రీనివాస్‌కు తాజాగా పోలీసులు నోటీసులు ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా చేర్చారు. పోచంపల్లిపై సెక్షన్-3 అండ్ గేమింగ్ యాక్ట్, సెక్షన్-11 యానిమల్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు. కాగా, ఫామ్‌హౌస్‌ను శివ కుమార్ వర్మ లీజ్‌కు తీసుకున్నట్టు తెలుస్తోంది.

## వక్ఫ్ సవరణ బిల్లు -2024పై నివేదికకు రాజ్యసభ ఆమోదం



న్యూఢిల్లీ : 'వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రూపొందించిన నివేదికను కేంద్ర ప్రభుత్వం గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. జేపీసీకి చైర్మన్‌గా వ్యవహరించిన జగదంబికా పాల్, బిజెపి ఎంపీ సంజరు తదితరులు ఈ ముసాయిదా బిల్లుపై తమ నివేదికను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ బిల్లుపై నివేదికను రాజ్యసభ ఎంపీ మేధా కులకర్ణి సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం నెలకొంది. నివేదికపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. తాము సమర్పించిన డిస్సెంట్ (అసమ్మతి) నోట్‌ను తొలగించారంటూ నిరసనకు దిగారు. సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ 20 నిమిషాల పాటు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఈ నిరసనల మధ్యే ఈ నివేదికకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కాగా, జనవరి 29న ముసాయిదా నివేదికను జెపిసి ఆమోదించిన విషయం తెలిసిందే. బీజేపీ సభ్యులు సూచించిన 14 సవరణలను కమిటీ ఆమోదించింది. అయితే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఆప్, శివసేన(యూబీటీ), ఏఐఎంఐఎంతోసహా ప్రతిపక్ష సభ్యులు సూచించిన ప్రతి మార్పును కమిటీ తిరస్కరించింది. ఈ సవరణలతో వక్ఫ్‌బోర్డులలో ముస్లిమేతరులు కూడా సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుపై ముస్లింలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి త్వరితగతిన ఆమోదింపజేసుకుంది.

## వాషింగ్టన్ కు చేరుకున్న ప్రధాని మోదీ



వాషింగ్టన్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. "డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి" అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారుజామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం (ఫిబ్రవరి 13)న వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోదీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు.

# కార్పొరేట్లకు రెడ్ కార్పెట్

### కంపెనీలకు విమానయాన సంస్థల స్పెషల్ ఆఫర్లు
### కొత్త సర్వీసులు, ఫీచర్లు అందుబాటులోకి
### ఎస్ఎంఈల కోసం ఎయిరిండియా ప్రత్యేక పోర్టల్
### ఇండిగో కూడా బిజినెస్ క్లాస్ విభాగంలోకి ఎంట్రీ
### ట్రావెల్ ఏజెంట్లకు ఎయిర్ మారిషస్ ప్రోత్సాహకాలు



ప్రపంచంలోనే అతి పెద్ద విమానయాన మార్కెట్లలో భారత్‌ది మూడో స్థానం. పదేళ్ల వ్యవధిలో (2024 ఏప్రిల్ నాటికి) సీటింగ్ సామర్థ్యం 79 లక్షల నుంచి 1.55 కోట్లకు పెరిగింది. విమానయానం మరింతగా వృద్ధి చెందుతున్న అంచనాల మధ్య వేల కొద్దీ విమానాలకు ఆర్డర్లిచ్చిన ఎయిరిండియా, ఇండిగో లాంటి దిగ్గజాలు.. గణనీయంగా పెరుగుతున్న కార్పొరేట్ ప్రయాణికులపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నాయి. కన్సల్టెన్సీ సంస్థ డెలాయిట్ నివేదిక ప్రకారం 2023 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా కార్పొరేట్ ట్రావెల్ మార్కెట్ (హోటళ్లు, విమానయాన సంస్థలు, రైళ్లు, క్యాబ్‌లు కలిపి) దాదాపు 10.6 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇందులో ఎయిర్‌లైన్స్ మార్కెట్ వాటా 53 శాతంగా (5.6 బిలియన్ డాలర్లు) ఉంది. కార్పొరేట్ల ప్రయాణాలు మరింతగా పెరుగుతాయన్న అంచనాల నేపథ్యంలో విమానయాన సంస్థలు కూడా ఈ విభాగంపై మరింతగా దృష్టి పెడుతున్నాయి. ప్రత్యేక ఆఫర్లతో కార్పొరేట్, సంపన్న ప్రయాణికులను ఆకట్టుకునేందుకు దేశ విదేశ ఎయిర్‌లైన్స్ పోటీపడుతున్నాయి. ఈ క్రమంలోనే చిన్న, మధ్య తరహా సంస్థలపై (ఎస్ఎంఈ) ఎయిరిండియా దృష్టి సారించింది. సాధారణంగా మార్కెటింగ్‌పరంగా వాటిని చేరుకోవడం కొంత కష్టతరం కావడంతో, అవే నేరుగా బుకింగ్ చేసుకునేందుకు వీలు కల్పిస్తూ విడిగా పోర్టల్ ఏర్పాటు చేసింది. దీని ద్వారా బుక్ చేసుకుంటే ఆకర్షణీయమైన చార్జీలను కూడా ఆఫర్ చేస్తోంది. దీంతో పాటు విస్తారా ను విలీనం చేసుకున్న తర్వాత సేల్స్ టీమ్ పటిష్టం కావడం, నెట్‌వర్క్ విస్తరించడం వంటి అంశాలు కార్పొరేట్ బిజినెస్ పెంచుకునేందుకు ఎయిరిండియాకు ఉపయోగపడుతున్నాయి. గత కొన్నాళ్లుగా కంపెనీ సుమారు 1,700 పైచిలుకు కార్పొరేట్ క్లయింట్లను దక్కించుకుంది. మరోవైపు బడ్జెట్ విమానయా న సంస్థగా పేరొందిన ఇండిగో కూడా కార్పొరేట్ క్లయింట్లను ఆకట్టుకునేందుకు కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా కొన్ని కీలక రూట్లలో బిజినెస్ క్లాస్‌ను ప్రవేశపెడుతోంది. గతేడాది నవంబర్‌లో ప్రారంభించిన ఈ కొత్త సర్వీసులకు మంచి స్పందన రావడంతో ఢిల్లీ-చెన్నై రూట్లో కూడా ఈ కేటగిరీని ప్రవేశపెట్టడంపై కసరత్తు చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. 2025 ఆఖరు నాటికి 45 విమానాల్లో బిజినెస్ క్లాస్ సీట్లు ఉంటాయని కంపెనీ సీఈవో పీటర్స్ ఎల్బర్స్ పేర్కొన్నారు. 2025 జూన్ నాటికే ఇలాంటి 94 విమానాలను సమకూర్చుకోవాలని ఎయిరిండియా లక్ష్యంగా పెట్టుకుంది.

### ప్రత్యేక సదుపాయాలు..

బిజినెస్ క్లాస్ ప్రయాణికులకు లగ్జరీ అనుభూతిని అందించేందుకు విమానయాన సంస్థలు పోటీపడుతున్నాయి. ఇండిగోలో సీట్ల వరుసల మధ్య స్థలం 38 అంగుళాలుగా ఉంటే, ఎయిరిండియాకు 40 అంగుళాల స్థాయిలో ఉంటోంది. ఇండిగో సీట్లు అయిదు అంగుళాల మేర రిక్లైన్ అయితే, ఎయిరిండియావి 7 అంగుళాల వరకు రిక్లైన్ అవుతాయి. ఇక రెండు ఎయిర్‌లైన్స్ చెకిన్, బోర్డింగ్, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ విషయాల్లో బిజినెస్ క్లాస్ ప్రయాణికులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నాయి.

### అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ కూడా..

ఆర్థిక పరిస్థితులపై సానుకూల దృక్పథంతో ప్రయాణాలు మరింతగా పుంజుకుంటాయన్న అంచనాల నేపథ్యంలో బిజినెస్ క్లాస్‌లో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ కూడా పోటీపడుతున్నాయి. మలేసియా ఎయిర్‌లైన్స్ కొన్నాళ్ల క్రితమే తమ కార్పొరేట్ ట్రావెల్ ప్రోడక్ట్‌ను సరికొత్తగా తీర్చిదిద్దింది. అప్‌గ్రేడేషన్, అదనపు బ్యాగేజ్ అలవెన్స్ మొదలైన వాటికి రివార్డు పాయింట్లను అందించడంతో పాటు వాటిని రిడీమ్ కూడా చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. అలాగే ఎస్ఎంఈలకు ప్రత్యేక చార్జీలు, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన తోడ్పాటు అందిస్తోంది. తమ దేశంలో సమావేశాలు, కాన్ఫరెన్సులు, ఈవెంట్లను నిర్వహించుకునేందుకు క్లయింట్లను ప్రోత్సహించేలా ట్రావెల్ ఏజెంట్లకు ఎయిర్ మారిషస్ ప్రోత్సాహకాలు ఇస్తోంది. ఈ స్కీము కింద గ్రూప్ సైజు, ప్రయాణించిన ప్యాసింజర్లను బట్టి ఒక్కొక్కరి మీద రూ. 500-1,000 వరకు కమీషన్లు ఇస్తోంది. అజర్‌బైజాన్, జార్జియా, కజక్‌స్తాన్, ఉజ్బెకిస్తాన్ తదితర ప్రాంతాలకు డైరెక్ట్ కనెక్టివిటీ పెరగడంతో, ఆయా దేశాలకు ప్రయాణం చేసే వారి సంఖ్య కూడా పెరుగుతోందని థామస్ కుక్ ఇండియా వర్గాలు తెలిపాయి. థామస్ కుక్ ఇండియాకి సంబంధించి బిజినెస్ ట్రావెల్ సెగ్మెంట్ వార్షికంగా సుమారు 13 శాతం పెరిగింది.

# కుంటిసాకులు




ఇప్పటికే సమస్త జీవన రంగాలనూ అల్లుకుపోయిన కృత్రిమ మేధ (ఏఐ)పై పారిస్‌లో వరసగా రెండురోజులపాటు కొనసాగి మంగళవారం ముగిసిన మూడో శిఖరాగ్ర సదస్సు ఆశించిన ఫలితాలు అందించలేకపోయింది. సరిగ్గా రెండేళ్ల క్రితం బ్రిటన్‌లోని బ్లెచ్‌లీ పార్క్‌లో జరిగిన తొలి ఏఐ శిఖరాగ్ర సదస్సు (సేఫ్టీ సమ్మిట్) పూర్తిగా భద్రతాపరమైన అంశాలపై దృష్టిపెట్టింది. నిరుడు దక్షిణ కొరియాలోని సియోల్‌లో జరిగిన రెండో శిఖరాగ్ర సదస్సు ప్రముఖ ఏఐ సంస్థల నుంచి భద్రతకు సంబంధించి నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటామన్న వాగ్దానాలు పొందగలిగింది. దానికి కొనసాగింపుగా పారిస్ శిఖరాగ్ర సదస్సును 'ఏఐ యాక్షన్ సమ్మిట్'గా నామకరణం చేశారు. ఏఐ పరిమితు లేమిటో, అంతర్జాతీయ స్థాయిలో అందుకు పాటించాల్సిన నిబంధనలేమిటో ఈ శిఖరాగ్ర సదస్సు నిర్దేశిస్తుందని అందరూ ఊహించారు. కానీ బ్లెచ్‌లీ సదస్సు సాధించిన కొద్దిపాటి విజయాలనూ పారిస్ సదస్సు ఆవిరి చేసింది. దాపరికం లేని, సమ్మిళిత ఏఐ సాధనకు సమష్టిగా కృషి చేయాలన్న పిలుపునైతే ఇచ్చిందిగానీ, ఈ డిక్లరేషన్‌పై సంతకం చేసేది లేదని అమెరికా, బ్రిటన్‌లు మొరాయించాయి. మనతోపాటు 60 దేశాలు అంగీకరించిన ఈ డిక్లరేషన్‌ను అగ్రరాజ్యాలు కాదన్నాయంటే ఈ రంగం తీరుతెన్నులు ఎలా వుండబోతున్నాయో అంచనా వేయొచ్చు. 'కొన్నేళ్ల క్రితం చర్చించిన ఏఐ భద్రత గురించి మాట్లాడటానికి ఇక్కడకు రాలేదు. ఏఐలో వెల్లువలా వచ్చిపడే అవకాశాలే నావరకూ ప్రధానాంశం' అని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుండబద్దలు కొట్టారు. ఆయన ప్రస్తావించిన ఏఐ భద్రత అనేది నిజానికి 2023లో బ్రిటన్ చొరవతో బ్లెచ్‌లీ పార్క్ శిఖరాగ్ర సదస్సులో లోతుగా చర్చించిన అంశం. కానీ సదస్సులో పాల్గొన్న బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆ సంగతే గుర్తులేనట్టు వ్యవహరించి అమెరికా తోకపట్టుకుపోయారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా దేశాల వైఖరులు మారితే అంతర్జాతీయంగా వాటికి విశ్వసనీయత ఏముంటుంది? ఇప్పటికే అమె రికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పారిస్ వాతావరణ ఒడంబడిక నుంచి బయటికొస్తున్నట్టు ప్రకటించారు. లక్షల కోట్ల పెట్టుబడితో ప్రధాన ఏఐ సంస్థలన్నీ సాగిస్తున్న పరిశోధనలు భవిష్యత్తులో ఎటువంటి కొత్త ఆవిష్కరణలకు అంకురార్పణ చేస్తాయో, అవి ప్రపంచ పౌరుల జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపగలవోనన్న ఆందోళన అగ్రరాజ్యాలకు లేశమాత్రమైనా లేదని తేలిపోయింది.

ఏఐతో ఉద్యోగాలకు ముప్పు వచ్చిపడుతుందని, భవిష్యత్తు అగమ్యగోచరమవుతుందని అన్ని దేశాల్లోనూ భయాందోళనలున్నాయి. వందమంది గంటలో చేయగల పని ఏఐ కొన్ని క్షణాల్లో చేసి చూపటాన్ని గమనిస్తే అవి సహేతుకమైనవేనన్న అభిప్రాయం కలుగుతుంది. అయితే శిఖరాగ్ర సదస్సుకు సహాధ్యక్షత వహించిన ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్టు ఉద్యోగాల స్వభావం మారు తుంది తప్ప ఉద్యోగాలు పోవు. కొత్త సాంకేతికతలు అడుగుపెట్టినప్పుడు ఆ నైపుణ్యతలను పెంచు కోలేనివారికి ఇబ్బందులుంటాయి. ఆ సాంకేతికతల్ని లొంగదీసుకోవటమే ఇందుకు పరిష్కారం. ఏఐ ఇప్పుడు దాదాపు అన్ని రంగాల్లోనూ అద్భుతాలు సృష్టిస్తోంది. ముఖ్యంగా వైద్య, వైజ్ఞానిక రంగాల్లో చోటుచేసుకుంటున్న పరిశోధనలు పూర్తి స్థాయిలో అందుబాటులోకొస్తే ఊహకందని వినూత్న ఆవిష్కరణలు రంగప్రవేశం చేస్తాయి. చికిత్సకు లొంగని మొండివ్యాధులు పలాయనం చిత్తగిస్తాయి. ఆయుఃప్రమాణాలు పెరుగుతాయి. అయితే రక్షణ, యుద్ధతంత్ర, అంతరిక్ష రంగాల్లో ఇది సృష్టించగల ఉత్పాతాలు చిన్నవేమీ కాదు. ఇందుకు కొత్త తరం ఏఐ మోడల్స్ ఉదాహరణ. తాజా మోడల్ ఒకటి సవరణలకు అవకాశం లేకుండా తన సృజనకర్తనే పక్కదారి పట్టించేలా తనను తాను కాపీ చేసుకుందని ఆ రంగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు బయటపెట్టారు. వచ్చే అయిదేళ్లలో సూపర్ హ్యూమన్ స్థాయి ఏఐ రూపొందటం ఖాయమని వారంటున్నారు. భద్రతకు సంబంధించి ఏఐలో సాగుతున్న పరిశోధనల్లో తలెత్తే ప్రశ్నలకు పరిష్కారం కనుగొనకపోతే పరిణామాలు దారుణంగా ఉంటాయన్నది వారి హెచ్చరిక. కానీ అమెరికా తప్పుడు సూత్రీకరణలు చేస్తోంది. భద్రత గురించిన జాగ్రత్తలను సెన్సార్‌షిప్‌గా వక్రీకరిస్తోంది. యూరప్ యూనియన్ (ఈయూ) రూపొందించిన నియంత్రణ చట్టాలు ఆ రంగం పీకనొక్కడానికే పనికొస్తాయని వాన్స్ భాష్యం చెబుతున్నారు. ఏఐ విషయంలో సైద్ధాంతిక పక్షపాతాలకు అతీతంగా వ్యవహరించాలని, స్వేచ్ఛనీయాలని ఆయన డిమాండ్. తప్పుడు సమాచార వ్యాప్తిని గుర్తించి తొలగించటానికి ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలు రూపొందించుకున్న ఉపకరణాలను (ట్రంప్ వస్తారనగానే ఆ సంస్థలు స్వచ్ఛందంగా వాటిని ఉపసంహరించుకున్నాయి) సెన్సార్‌షిప్‌గా వక్రభాష్యం చెప్పినవారు ఇంతకుమించి ఆలోచించగలరా? ఏఐ రంగంలో ఇప్పట్లాగే భవిష్యత్తులోనూ తన ప్రాబల్యమే కొనసాగుతుందని, దాన్ని గుప్పెట్లో పెట్టుకుని లక్షల కోట్ల లాభాలు ఆర్జించవచ్చని అమెరికా కలగంటోంది. కానీ ఇటీవల చైనా నుంచి వచ్చిన డీప్‌సీక్ దూకుడు గమనిస్తే ఈ రంగం ఎవరి జాగీరూ కాదని స్పష్టమవుతోంది. ఇలా నిరంతరం ఊహాతీతంగా చక చకా ఎదుగుతున్న రంగానికి బాధ్యతాయుతమైన మార్గాన్ని నిర్దేశించకపోతే దానివల్ల మానవాళికి ముప్పు కలిగే అవకాశం లేదా? సురక్షిత, హేతుబద్ధ, పారదర్శక ఏఐ రూపొందటానికి దేశాలన్నీ సమష్టిగా కృషి చేయకపోతే, సాధించే అభివృద్ధిని ఇచ్చిపుచ్చుకునే సంస్కృతి నెలకొల్పనట్టయితే అది స్వీయ వినాశనానికే దారితీస్తుందని అన్ని దేశాలూ గుర్తించాలి.

# ఆంగ్ల భాషతోనే అవకాశాలు




మన ఆలోచనలను, భావాలను ఒకరితో ఒకరు పంచుకోవడానికి భాష చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయి. చాలా దేశాలకు ఒక జాతీయ భాష కూడా ఉంది. అయినా ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్లభాష డిమాండ్ పెరుగుతూ ఉంది. ఇదీ ప్రపంచంలో ఉమ్మడి దేశాల భాషగా, అంతర్జాతీయ భాషగా చలామని అవుతుంది. దేశాల మధ్య అంతరాన్ని తగ్గించి, అందరికీ విస్తృత అవకాశాలను ఆంగ్ల భాష అందిస్తున్నది. భారతదేశంలో బహుళ ప్రాంతీయ భాషలు ఉన్నాయి. కానీ ప్రొఫెషనల్ లాంగ్వేజ్‌గా ఇంగ్లీష్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రపంచ దేశాలు కమ్యూనికేషన్ ప్రధాన వనరుగా ఆంగ్ల భాషను స్వీకరించడం వలన ప్రయాణం, పర్యాటకం, విద్య, వ్యాపారం, వినోదం, సైన్స్, టెక్నాలజీ మొదలైన వాటిలో అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడ్డాయి. ఆంగ్లంలో రాయబడిన పుస్తకం, ప్రాంతీయ భాషలో రాయబడిన పుస్తకం కంటే చాలా బాగా చేరుకుంటుంది. ప్రాంతీయ భాషకు పరిమితులు ఉంటాయి, అది తెలియని ఎవరైనా దానిని అర్థం చేసుకోలేరు. ఫలితంగా, ప్రేక్షకులు తక్కువగా ఉంటారు. కానీ ఇంగ్లీష్ వంటి సాధారణ భాషకు ఈ పరిమితి ఉండదు. మొదట ఇంగ్లాండ్ జాతీయ భాషగా ఇంగ్లీషు ఉండేది. తరువాత, బ్రిటిష్ సామ్రాజ్యవాదం, వలసరాజ్యాల ఫలితంగా ఈ భాష అనేక దేశాలకు పరిచయమైంది. చివరికి ఇది భారతదేశం, ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా మొదలైన వారి కాలనీలలో ప్రాథమిక, ద్వితీయ భాషగా మారింది. బ్రిటిష్ వారి పరిపాలన అంతరించినప్పటికీ%ఔ% వారి భాష ఇప్పటికీ దాదాపు సగానికి పైగా ప్రపంచాన్ని శాసిస్తుంది. నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 67 దేశాలు ఇంగ్లీషును అధికారిక భాషగా ప్రకటించుకున్నాయి. ప్రపంచ జనాభాలో నాలుగో వంతు ఇంగ్లీష్ భాషను మాట్లాడతారు. చిన్న వయస్సులోనే విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి అనేక దేశాలు తమ పాఠశాల పాఠ్యాంశాల్లో ఇంగ్లీషును రెండవ భాషగా చేర్చాయి. ఈ క్రమంలో భారత్ సైతం ఇంగ్లీష్ భాషను రెండో భాషగా స్వీకరించింది. ప్రపంచీకరణ నేపథ్యంలో భారత్ ఆంగ్లభాషణను పుణికిపుచ్చుకొని ముందుకు పోతున్నది. ఆంగ్లభాష సంభాషణా నైపుణ్యంలో ప్రపంచ సగటు (54) కంటే భారత్ (57) మెరుగ్గా ఉందని గ్లోబల్ ఇంగ్లీష్ ప్రొఫిషియన్సీ పేరుతో పియర్సన్ సంస్థ నిర్వహించిన సర్వే వెల్లడించింది. ఇంగ్లీష్ ప్రధాన వ్యాపార భాష, ప్రపంచ శ్రామికశక్తిలోకి ప్రవేశించాలంటే ప్రజలు ఇంగ్లీష్ మాట్లాడటం దాదాపుగా అవసరంగా మారింది. ఆంగ్ల పరిజ్ఞానం మెరుగైన కెరీర్‌కు, అధిక ఆదాయానికి దారితీస్తుంది. మంచి ఆంగ్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలు జీవితంలో ముందుకు వెళ్లడానికి అతి ముఖ్యమైన సాఫ్ట్ స్కిల్స్. అందుకే పాఠశాల దశనుంచి అన్ని సబ్జెక్టులను ఆంగ్ల మాధ్యమంలో బోధించినప్పుడు విద్యార్థులు భవిష్యత్తులో బాగా రాణించగలరు. అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు వ్యాపారం, ఉపాధి, శ్రేయస్సును పెంచడానికి ఆంగ్లం ప్రధానంగా మారింది. కావున విద్యా వ్యవస్థలలో ఆంగ్ల భాషకు అపారమైన డిమాండ్ ఉంది. పాఠశాలల్లో ఇంగ్లీష్ ఒక ప్రధాన బోధనా మాధ్యమంగా మారింది. సగటు తల్లిదండ్రులు సైతం ఇంగ్లీష్ మీడియంలో తన పిల్లలు చదివిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక దశ నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాయి. పుస్తకాలను కూడా ఆంగ్లంలో ముద్రిస్తున్నారు. ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఇదీ గొప్ప ముందడుగు. ఇటీవల ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించడానికి తెలంగాణ ప్రభుత్వం 'ఇంగ్లీష్ దినోత్సవం'గా సరోజినీనాయుడు జయంతి అయిన ఫిబ్రవరి 13 జరపనున్నారు. ఆమె ప్రముఖ కవయిత్రి, స్వాతంత్ర్య సమరయోధురాలు. ఆమె జయంతిని ఈ సంవత్సరం నుంచి ఇంగ్లీష్ భాషా దినోత్సవంగా జరపాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశించింది. ఈ రోజున పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, స్టోరీ రైటింగ్ పోటీలు నిర్వహించనున్నారు. తద్వారా విద్యార్థుల్లో ఆంగ్లం ప్రాముఖ్యతను వివరిస్తారు. పిల్లలను భవిష్యత్తు వ్యవస్థాపకులు, వైద్యులు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లుగా తయారు చేయడానికి, చిన్నప్పటి నుండే ఆంగ్లంతో పాటు బహుభాషా అభ్యాసాన్ని ప్రోత్సహించాలి. ఆంగ్ల భాష మంచిది అయినప్పటికీ మన జీవితాలపై ఆంగ్ల భాష ప్రభావంతో మాతృభాషను విస్మరించవద్దు.

# నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగదు

## రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్



నంద్యాల కలెక్టరేట్ : అర్హులైన, న్యాయమైన లబ్ధిదారులకు తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర న్యాయ శాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ అన్నారు. కానాల గ్రామానికి చెందిన జగనన్న కాలనీ లబ్ధిదారులు గురువారం మంత్రి ఫరూక్ కార్యాలయం కు చేరుకొని కార్యాలయం ముందు బైఠాయించారు. దీనితో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది.. పోలీసులు జోక్యం చేసుకొని ఇక్కడ నుండి వెళ్లిపోవాలని చెప్పినా లబ్ధిదారులు వినిపించుకోలేదు. చివరకు మంత్రి ఫరూక్ ఆందోళన చేస్తున్న లబ్ధిదారుల వద్దకు వచ్చి వారి సమస్యలను విన్నారు. గతంలో కాంగ్రెస్, వై సీపీ ప్రభుత్వాలు తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలను ఇతరులకు కేటాయించారని, ఈ స్థలాల్లోకి రావద్దంటు రెవిన్యూ అధికారులు పోలీసులను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన చెందారు. అలాగే స్థానిక టీడీపీ నాయకులకు ఇక్కడ స్థలాలు లేవు.. వారి కోసం తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలను, ఈ కాలనీలను వాడుకుంటామని అంటున్నారని కానాల ప్రజలు మంత్రతికి తెలిపారు. ఒకవేళ తమకు అక్కడే ఇళ్లు కావాలంటే 50 వేలు ఇవ్వండంటూ టిడిపి నేతలు బెదిరింపులకు దిగుతున్నారని, తమ స్థలాలు తమకే ఇవ్వాలని తాము ఇళ్లు కట్టుకుంటామని లబ్ధిదారులు మంత్రి ఫరూక్ దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ.. కానాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. జగనన్న కాలనీ, ఇందిరమ్మ కాలనీ లలో ఎవరైతే నిజమైన అర్హులైన లబ్ధిదారులు ఉన్నారో వారికి తప్పకుండా స్థలాన్ని కేటాయించి, ఇల్లు కూడా నిర్మిస్తానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు . సోషల్ మీడియాలో కొన్ని ఫేక్ వార్తలు వస్తున్నాయని వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు.ు

# అసమ్మతి నోట్లను తొలగించిన జెపిసి కమిటీ నివేదికను మేం అంగీకరించం : ఖర్గే



న్యూఢిల్లీ : రాజ్యసభలో వక్ఫ్ (సవరణ) బిల్లు - 2024 నివేదికను జెపిసి కమిటీ రాజ్యసభ ముందుంచింది. అయితే ఈ నివేదికలో ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి నోట్లను తొలగించి రాజ్యసభలో ప్రవేశపెట్టడంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్రంగా వ్యతిరేకించారు. నేడు ఈ నివేదికపై చర్చ సందర్భంగా ఖర్గే రాజ్యసభలో మాట్లాడుతూ.. 'వక్ఫ్‌బోర్డుపై జెపిసి నివేదికలో చాలామంది ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి నివేదిక ఉంది. కానీ ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి నోట్లను తొలగించి మా అభిప్రాయాలను బుల్డోజ్ చేయడం సరికాదు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధం. ఈ చర్య ఖండించదగినది. ఈ నివేదిక కోసం బయటి నుంచి స్టాక్ హోల్డర్లను పిలిపించి వారి వాంగ్మూలాలను తీసుకున్నారు. అసమ్మతి నివేదికను తొలగించిన తర్వాత సమర్పించిన ఏ నివేదికనైనా నేను ఖండిస్తున్నాను. ఇలాంటి ఫేక్ రిపోర్టులను మేము ఎప్పటికీ అంగీకరించం. నివేదికలో భిన్నాభిప్రాయాలు లేకుంటే.. దానిని వెనక్కి పంపి.. మళ్లీ సమర్పించాలి' అని ఆయన అన్నారు. కాగా, ఈ నివేదిక రాజ్యసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. ఈ నిరసలపై బిజెపి నేత జెపి నడ్డా తీవ్రంగా మండిపడ్డారు. సభలో ప్రతిపక్ష సభ్యులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిసున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024 ప్రతిపక్ష నిరసనల మధ్యే రాజ్యసభలో ఆమోదం పొందింది. నేడు మధ్యాహ్నం 2 గంటలకు ఈ బిల్లు నివేదికను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.

# 'ఢిల్లీలో కరెంట్ కష్టాలు.. ప్రజలు ఇన్వెర్టర్లు కొంటున్నారు'




న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 70 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ 48 స్థానాలో అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇక ఆప్ 22 స్థానాలతో ప్రతిపక్ష పాత్రకే పరిమితమైంది. ఢిల్లీలో అప్పుడే కరెంట్ కష్టాల్లో మొదలయ్యాయంటూ ఆప్ నేత, మాజీ ముఖ్యమంత్రి అతిషి ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన మూడు రోజుల్లోనే ఢిల్లీలో కరెంట్ కష్టాలు ఆరంభం అయ్యాయంటూ సెటైర్లు వేశారు. బీజేపీకి ఎలా పరిపాలించాలో తెలియడం లేదు. ప్రధానంగా పరిస్థితిని బట్టి కరెంట్ సదుపాయాన్ని ప్రజలకు పూర్తి స్థాయిలో ఇవ్వడంలో బీజేపీ అప్పుడే విఫలమైంది. దీనిపై నాకు ఇప్పటికే చాలా ఫిర్యాదులొచ్చాయి. చాలా ఏరియాల నుంచి పలు ఫిర్యాదులు నా దృష్టికి వచ్చాయి. ప్రజలు అప్పుడే కరెంట్ ఉంటుందనే నమ్మకం కోల్పోయారు. వారు ఇన్వెర్టర్లు కొనుగోలు చేయడం ఇప్పటికే ఆరంభించారు. . ఢిల్లీని యూపీ తరహాలో మార్చబోతున్నారు అనడానికి ఇదే ఉదాహరణ' అని ఆమె విమర్శించారు. ఢిల్లీలో అధికారం చేజిక్కించుకున్న బీజేపీ.. ఇంకా అక్కడ ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేయలేదు. ప్రధాని మోదీ అమెరికా పర్యటన అనంతరం ఢిల్లీ సీఎంను ప్రకటించే అవకాశం ఉంది. ఢిల్లీ సీఎంగా బీజేపీ ఇంకా ఎంపిక చేయకుండానే, పూర్తి స్థాయి పరిపాలన బాధ్యతలు తీసుకోకుండానే ఆప్ విమర్శలు చేయడాన్ని కూడా పలువురు తప్పుబడుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు



హైదరాబాద్ : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. ఆయన్ను విజయవాడ తరలిస్తున్నారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి, బెదిరింపులకు పాల్పడిన కేసులో వంశీని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై జరిగిన దాడిపై కేసు సత్యవర్ధన్ ఫిర్యాదు నమోదు చేశారు. సత్యవర్ధన్ ఆ ఫిర్యాదును కోర్టులో వెనక్కి తీసుకున్నారు. కోర్టులో పిటిషన్ సత్య వర్ధన్ ఎందుకు వెనక్కి తీసుకున్నాడు అనే దానిపైన పోలీసులు విచారణ చేపడితే, వల్లభనేని వంశీ, అతని అనుచరులు తనను కిడ్నాప్ చేసి, బెదిరింపులకు పాల్పడి వెనక్కి తీసుకునేలా చేశారని సత్యవర్ధన్ పోలీసులకు తెలిపారు. దీని ఆధారంగా వంశీ, అతని అనుచరులుపై పోలీసులు కేసు నమోదు చేశారు. వంశీ ప్రస్తుతం పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నారు. వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద కేసు నమోదు చేశారు. . కిడ్నాప్ కేసులో వంశీతో పాటు ఐదుగురు అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వంశీ ఇంటికి నోటీసులు అంటించిన పటమట పోలీసులు హైదరాబాద్ రాయదుర్గంలోని మైహోం భుజాలో ఆయనను అరెస్టు చేశారు. ఏపీలోని గన్నవరం టిడిపి కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వంశీని ఏ71గా పోలీసులు చేర్చారు.

# అక్రమ వలసదారుల్ని వెనక్కు పంపలేరా?



అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారిని వెనక్కు పంపుతుంటే భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. దేశం లోకి చొరబడిన అక్రమవలసదారులను వెనక్కు పంపకుండా కాలయాపన చేస్తున్నారని సర్వోన్నత న్యాయస్థానం అసోం ప్రభుత్వంపై ఇటీవల ఆగ్రహించడం గమనార్హం. వారిని పంపించడానికి ముహూర్తం కోసం చూస్తున్నారా అని వ్యాఖ్యానించింది. 'వారి దేశం ఏదో మీకు తెలుసు. వారి చిరునామా ఏదో తెలిసేవరకు మీరు ఎలా వేచి ఉంటారు? వారు ఎక్కడికి వెళ్లాలో ఆ దేశం నిర్ణయించుకుంటుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వారిని వెనక్కు పంపే విషయంలో విదేశాంగ మంత్రిత్వశాఖ సహాయం కోరుతూ ఎందుకు ప్రతిపాదనను సమర్పించలేదని నిలదీసింది. అక్రమవలసదారులను వెనక్కు పంపడంలో అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి చూసైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కోవాల్సిన అవసరం ఏర్పడింది. అమెరికాలో వీసా గడువు ముగిసిన వారు, అక్రమ వలసదారులు లక్షల సంఖ్యలో ఉన్నారు. అటువంటివారిలో 18,000 మంది భారతీయులున్నారని అమెరికా ప్రభుత్వం గుర్తించి వెనక్కు పంపడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మన దేశంలో అక్రమ చొరబాటుదారులుగా గుర్తించిన వారిని వెంటనే వెనక్కు పంపకుండా తీరని జాప్యం చేస్తున్న అసోం ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌తో సరిహద్దు కలిగిన పశ్చిమబెంగాల్, అసోం వంటి రాష్ట్రాల్లో అక్రమ చొరబాట్ల సమస్య చాలా ఎక్కువగా ఉంది. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో ఉన్న పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌కు చెందిన అక్రమవలసదారులను వెనక్కు పంపడం లేదు. ఎందుకనో వీరికి ఓటరు గుర్తింపు కార్డుతో సహా మిగతా ప్రయోజనాలన్నీ ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతుండడంలో రాజకీయ మతలబు ఏదో ఉందని విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ బంగ్లాదేశీ చొరబాటుదారులు స్థానిక ప్రజల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారని, మతోన్మాదంతో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికుల నుంచి ఆందోళనలు వస్తున్నాయి. ఈ పరిస్థితిని గమనించి కేంద్ర ప్రభుత్వం సరిహద్దు రాష్ట్రాల్లో నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సి)ని తీసుకు వచ్చి అక్రమ చొరబాటుదారులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది. అలా గుర్తించిన వారిని వెనక్కు పంపే ప్రయత్నంలో డిటెన్షన్ సెంటర్లలో చేర్చింది. అలాంటి గుర్తించిన 63 మందిని వెనక్కు పంపకపోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకసారి ఒక వ్యక్తిని అక్రమ చొరబాటుదారుగా గుర్తించాక, వెనక్కు పంపించాల్సిందే. ఆర్టికల్ 21 ప్రకారం సుదీర్ఘకాలం డిటెన్షన్ సెంటర్లలో నిర్బంధించి ఉంచడం చెల్లదు. అందుకనే రెండు వారాల్లో వారిని తిరిగి వెనక్కు పంపేయాలని, అలా పంపించినట్టు అఫిడవిట్ సమర్పించాలని అసోం ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. అయితే అసోం సీనియర్ అధికారి వర్గాలు ఈ విషయంలో తామే నిర్ణయం తీసుకోలేమని, వారిని వెనక్కు పంపాలన్న నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి తప్ప అసోం రాష్ట్రం స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే హక్కులేదని స్పష్టం చేస్తున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేసామని, మళ్లీ దీనిపై రాస్తామని అసోం అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే అక్రమవలసదారులను వెనక్కి పంపే ప్రక్రియను బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) చేపట్టవలసి ఉంటుంది. మరో ముఖ్యమైన విషయం.. ఎవరినైతే తిరిగి వెనక్కుపంపించడానికి మనం సిద్ధమవుతామో, వారిని చేర్చుకోడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం తప్పనిసరిగా అంగీకరించాల్సి ఉంటుంది. దేశంలోనే భారీ డిటెన్షన్ సెంటర్‌ను పశ్చిమ అసోం గోల్‌పరా జిల్లాలో 2023లో ఏర్పాటు చేయకముందు ఆరు జిల్లా జైళ్లు డిటెన్షన్ సెంటర్లుగా పనిచేసేవి. 2021 ఆగస్టులో అసోం ప్రభుత్వం ఈ కఠినమైన జైళ్ల వంటి డిటెన్షన్ సెంటర్లను మానవతా దృక్పథంతో తాత్కాలిక ఆశ్రయ శిబిరాలుగా మార్చింది. ప్రస్తుతం మటియా శిబిరంలో మాత్రమే విదేశీయులుగా ప్రకటించిన అక్రమ వలసదారులను ఉంచుతున్నారు. ఇక్కడ ఉండే మొత్తం 270 మంది అక్రమవలసదారుల్లో ఈ 63 మంది బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యా ముస్లింలుగా గుర్తించారు. ఇంకా మరో 750 మంది రెండేళ్లు డిటెన్షన్‌లో ఉండిన తరువాత బెయిలుపై బయటపడ్డారు. వీరిలో చాలా మంది కోర్టుల్లో కేసులతో పోరాడుతున్నారు. కొవిడ్19 మహమ్మారి సమయంలో.. రెండేళ్లకు మించి డిటెన్షన్ సెంటర్లలో ఉంటున్న అక్రమవలసదారులను కొన్ని షరతులపై తక్షణం విడుదల చేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అక్రమ వలసదారులు తాము వేరే దేశానికి చెందినవారమని నిరూపించుకున్నా లేదా సంబంధిత డాక్యుమెంట్లు చూపించినా వారిని వెనక్కు పంపడం సులువవుతుంది. అయితే అటాంటి ధ్రువపత్రాలు వారి వద్ద లేకుంటే అరెస్ట్ చేసే అవకాశం ఎక్కువ. అలాగే తాము భారతీయులమని వాదించినప్పటికీ, సరైన ధ్రువీకరణ పత్రాలు లేనందున విదేశీ ట్రిబ్యునల్స్ వీరిని విదేశీయులుగా ప్రకటించినప్పుడు వారిని స్వస్థలాకు తిరిగి పంపించే ప్రక్రియ చాలా కష్టం. బంగ్లాదేశ్‌లో వలసదారులు ఎవరైనా తాము బంగ్లాదేశీయులమే అని క్షేత్రస్థాయిలో నిరూపించే ధ్రువపత్రాలు లేకుంటే వారిని తమ దేశంలో చేర్చుకోవడానికి అంగీకరించరు. ఇదే విధంగా రోహింగ్యాలను చేర్చుకోవడానికి మయన్మార్ ఒప్పుకోవడం లేదు. అనేక ఉద్యమాల ఫలితంగా 1985లో కుదిరిన అసోం ఒప్పందం ప్రకారం 1971 మార్చి 24 తరువాత అసోంలోకి ప్రవేశించిన వారిని నిబంధనల ప్రకారం అక్రమవలసదారులుగా పరిగణిస్తారు. వారిని వెనక్కు పంపిస్తారు.

# బహుజనుల మద్దతు కోసం పిల్లిమొగ్గలు



బహుజనులను మురిపించడానికి బిజెపి ఎన్ని పిల్లిమొగ్గలేసినా అదంతా పైపై నాటకమే. ఎందుకంటే ఆ పార్టీ పుట్టుకతోనే కింది కులాలకు వ్యతిరేకం. అది దేశంలోని హిందూ మత ఛాందసులకు ప్రతినిధి. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను సమర్థించి, దాన్ని కాపాడుతూ తమ పబ్బం గడుపుకునే వర్గాల కూటమి. ఆ మాటకొస్తే అదొక్కటే కాదు, దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్ని అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. తమకున్నంత జ్ఞానం, సమర్థత కింది కులాల వారికి ఉండదనే అహంకారం ఉన్నత కులాలకు ఉంటుంది. అందుకే నాయకత్వమైనా, పెద్దరికమైనా ఎన్నడూ చేజారిపోనీయరు. విగ్రహ స్థాపనలైనా, విప్లవ పోరాటాలైనా తమతోనే సాధ్యమనే ధోరణి సాగుతున్నది. ఈ మధ్య ఓ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్ష పదవిని మాదిగ వ్యక్తికి అప్పగిస్తే అదో గొప్ప త్యాగానికి సంకేతంగా ప్రచారం అవుతోంది. అంటే ఇప్పటికీ తక్కువ కులాల్లో కొన్ని జాతులు ఎంత వివక్షను అనుభవిస్తున్నాయో తెలుస్తోంది. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా.. పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశంలోని బిసిలు, దళితులు తమ జాతులకు చెందిన నేతల ఆధ్వర్యంలో విడి ఉద్యమాలు మొదలు చేశారు. ఇవే తమ వాస్తవ యుద్ధ క్షేత్రాలు అన్నట్లుగా ఆయా జాతుల ఉద్యోగులు, యువత వాటికి సంపూర్ణ మద్దతు నిలుస్తున్నారు. బిసి, దళిత సంఘాలకు ఇంధనం వీరే. వారి శ్రమ ఒక కొలిక్కి వచ్చే రోజులు కూడా ముందుకు వచ్చాయి. బిసిలు కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్‌సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చమంటున్నారు. వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల గణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్‌సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార వేదికపై మంద కృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోబడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదు. వాటిని నెరవేర్చి ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి లేదు. పైగా వారిని ఎదగకుండా ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న దుర్బుద్ధి కూడా ఉంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. ఎన్నో ఏళ్లుగా దేశంలోని వెనుకబడిన వర్గాలు జనాభా లెక్కల్లో 'కులం' కూడా చేర్చాలని కోరుతున్నారు. అసలు దేశంలో బిసిలు ఎందరున్నారో తెలియడానికైనా లెక్కించండి అని కోరుతున్నారు. దానికి అగ్రకులాలు అడ్డుపడుతున్నాయి. కులాలు లెక్కలు దేశాన్ని ముక్కలు, చెక్కలు చేస్తాయని అగ్రకుల హిందువులు కొత్త రాగం అందుకుంటున్నారు. కుల గణన అడిగేవారినే దేశ విచ్ఛిన్నకర శక్తులుగా ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల క్యాస్ట్ ఫీలింగ్ పెరుగుతుందని, మనుషుల మధ్య అఘాతం ఏర్పడుతుందని కొత్తగా గోడలు కడుతున్నారు. పదేళ్లకు ఒకసారి జరిగే జనాభా లెక్కలు 2021 కోసం ముందుకు సాగడంలేదు. జనగణన జరిగినా అందులో కులం చేర్చే ప్రసక్తే లేదని కేంద్రంలోని పెద్దలందరూ అంటున్నారు. అలా ఎందుకు అని బిజెపిలోని బిసిలు ఎవరూ ప్రశ్నించడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టింది. అది ఏ మేరకు చట్టబద్ధతతో, ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందో కాలమే చెప్పాలి. ఇప్పటికే ఓట్ల కోసం బిసి లెక్కలు వేసిన కర్ణాటక, బీహార్, ఎపి రాష్ట్రాలు బిసి జనాభాకు కొత్తగా చేసిందేమీ లేదు. కేంద్రం చొరవలేకుండా జనాభా లెక్కలకు విలువ లేదని రాష్ట్రాలకు కూడా తెలుసు. ఎస్‌సి రిజర్వేషన్లలో విభజనను రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తేటతెల్లం చేసింది. ఆగస్టు 2024లో సుప్రీం ఈ మాట చెప్పినా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్కటి కూడా ఈ దిశగా అడుగు ముందుకు వేయలేదు. తెలంగాణ ప్రభుత్వం అధ్యయన కమిటీని వేసింది. 60 రోజుల్లో దళిత ఉపకులాల లెక్కల నివేదిక ఇవ్వాలని అక్టోబర్ 2024లో ఏకసభ్య కమిషన్ నియమించింది.దాని ఫలితాలు ఇంకా రానట్లే ఉన్నాయి. అంతా ఇష్టం లేని నాటక ఫుట్టాలే. తెలంగాణలో బిసిలను, మాదిగలను దువ్వేందుకు బిజెపికి తగిన సమయం ఇదే. వాటి నేతలను తమ దారిలోకి తెచ్చుకోవాలి. రాజ్యాంగబద్ధంగా రాష్ట్రాలకు ఎస్‌సి రిజర్వేషన్లను ఉపకులాలకు పంచవచ్చని కోర్టు చెప్పింది. తెలంగాణ ఈ విషయంలో రెండు అడుగులు వేసింది కాబట్టి ఆయా నేతలతో వాటి అమలు కోసం ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి అనే వ్యూహం బిజెపిది. అందుకే ఒకరికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి, మరొకరికి పద్మశ్రీ ఇచ్చింది. ఇప్పుడు ఈ ఇద్దరు నేతలు బిజెపి గొంతులే. వారిని కాంగ్రెస్ ప్రభుత్వం కుల నేతలుగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా భావిస్తుంది. వారి డిమాండ్ల సాధన బిజెపి ఖాతాలోకి వెళతాయి. అందుకే సమస్య పరిష్కారం కన్నా కయ్యాలు పెరిగే అవకాశం ఉంది. పద్మ పురస్కారాలకు తీసుకున్న ప్రజాస్వామ్య మేధావులు, రచయితలున్నారు. అయితే వారెప్పుడు తమను గౌరవించిన ప్రభుత్వం, పార్టీ గొప్పది అని వ్యాఖ్యానించలేదు. తమ బాటను మార్చుకోలేదు. ఉద్యమ నాయకులకు కూడా ఈ దృక్పథం ఉండాలి. ప్రభుత్వ సత్కారాన్ని స్వీకరించి, దాన్ని పొందడం వ్యక్తిగత విజయంగా, ఇచ్చిన వారికి తలొంచి బతికితే ఆ నాయకుడు లక్ష్యం నుంచి దారి తప్పినట్లే. ఒకరికి పద్మశ్రీ, మరొకరికి రాజ్యసభ పదవి కట్టబెడితే ఆయా నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న వర్గాలకు లభించేదేమిటి? ఇవ్వాళ్ళ ఈ గౌరవాలు ఇచ్చిన ప్రభుత్వం తమ డిమాండ్లను కూడా సానుకూలంగా తీసుకుంటుందని నమ్మవచ్చా! కానీ అలా జరగదు, ఎత్తిన గొంతులను చల్లబరచడానికే ఇవన్నీ. మరి నాయకులకు ఆ మాత్రం తెలియదా అంటే వారికి అన్ని తెలుసు.. ఇన్నేళ్ల ఉద్యమ అనుభవంతో వారు అలసి ఇంతకన్నా ఏమి సాధించలేమని అనుకోవడమో లేదా మా శ్రమకు ఇంతే ఫలితం దక్కింది అని సంతృప్తి పడడమో అయి ఉండాలి. వారి మూడు, నాలుగు దశాబ్దాల పోరాటం అజరామరమే. అయితే, ఇప్పుడు బిసిలకు గాని, మాదిగలకు గాని వారి డిమాండ్లపై నిజాయితీగా పోరాడే కొత్త నాయకత్వం కావాలి.

# మణిపూర్‌ను చక్కదిద్దే ముఖ్యమంత్రి కావాలి!




మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఎట్టకేలకు రాజీనామా చేశారు. రెండేళ్లుగా భయభ్రాంతులతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న ఆ రాష్ట్ర ప్రజల జీవితంలో ఈ పరిణామం ఇప్పటికిప్పుడు ఎలాంటి మార్పునూ తీసుకురాకపోవచ్చు. శాంతిభద్రతలు ఇప్పటికిప్పుడు గాడిన పడకపోవచ్చు కానీ, హింసాయుత వాతావరణం నెలకొన్నచోట ఓ శాంతి సుమం విచ్చుకునేందుకు దోహదపడవచ్చు. నెల రోజుల క్రితం కొత్త సంవత్సరం వేళ రాష్ట్ర ప్రజలనుద్దేశించి బీరెన్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని పరోక్షంగా అంగీకరించారు. జరిగిన దానికి ప్రజలను క్షమాపణ కోరారే తప్ప రాజీనామా చేస్తాననే మాట ఆయన నోటి వెంట రాలేదు. మరి, నెల రోజులు గడిచేసరికి ఆయనలో ఇంత మార్పు ఎలా వచ్చినట్టు? దీనికి కారణాలు లేకపోలేదు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్ష కాంగ్రెస్ సన్నద్ధమవుతోంది. అదే సమయంలో సొంత పార్టీ ఎంఎల్ఎలే తమ నేతపై కారాలు మిరియాలు నూరుతున్నారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే వారంతా విప్‌ను సైతం ధిక్కరించి, తీర్మానాన్ని గట్టెక్కించేందుకు కూడబలుక్కుంటున్నారని అధిష్ఠానానికి ఉప్పందడంతో ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌ను హుటాహుటిన దేశ రాజధానికి పిలిపించి, నయానా భయానా ఆయనను ఒప్పించి, రాజీనామా చేయించింది. లేకపోతే, మరికొంత కాలం ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగి ఉండేవారేమో. మరింత మంది అమాయకుల ప్రాణాలు అల్లర్లకు బలయ్యేవేమో! అన్నింటికీమించి బీరెన్ సింగ్‌పై ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆడియో క్లిప్పులు ఆయన ప్రతిష్ఠనే కాదు, ఆయనకు కొమ్ము కాస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠను కూడా మంటగలిపాయి. ఆడియో క్లిప్పుల వ్యవహారాన్ని కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సంస్థ సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్ళింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయుధాలను దోచుకునేందుకు మైతేయీలకు అవకాశమివ్వండంటూ బీరెన్ సింగ్ ఆదేశిస్తున్నట్లుగా వినబడిన ఆ ఆడియో క్లిప్పులు దేశ ప్రజానీకాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఆ గొంతు అక్షరాలా బీరేన్ దేనంటూ హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ ఫోరెన్సిక్ ల్యాబ్ ధ్రువీకరించినా, బీరేన్ న్యాయవాదులు అభ్యంతరం చెప్పడంతో సదరు ఆడియో క్లిప్పులను కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపాలంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ పరిణామంతో బిజెపి అధిష్ఠానానికి పచ్చివెలక్కాయ గొంతులో పడినట్లయింది. రెండేళ్ళుగా జాతుల సమరంతో ఒక రాష్ట్రం అతలాకుతలమవుతున్నా చూసీచూడనట్లు, అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్న కమలనాథుల వైఖరిని రాష్ట్ర ప్రజలు ఈసడించుకుంటున్నారు. విదేశీ పర్యటనలపై ప్రధానికి ఉన్న మక్కువ మణిపూర్‌పై లేదని, గత రెండేళ్ల కాలంలో ఆయన ఒక్కసారి కూడా మణిపూర్‌ను సందర్శించకపోవడం గర్హనీయమని దుమ్మెత్తిపోస్తున్న విపక్షాలకు కమలనాథులు ఏం సమాధానం చెబుతారు? మణిపూర్‌లో విపక్షం అధికారంలో ఉండి ఉంటే, కేంద్ర ప్రభుత్వం ఇలా మిన్నకుండేదేనా? 2023 మే నెలలో మైతేయిలు, కుకీల మధ్య మొదలైన వైరం ఇప్పటివరకూ 250 మందికి పైగా బలిగొంది. సుమారు 60 వేల మంది నిరాశ్రయులై, సహాయక శిబిరాల్లో మగ్గుతున్నారు. వారి పిల్లలు చదువుసంధ్యలకు దూరమయ్యారు. ఇరు జాతులకు చెందినవారు బాంబులు, తుపాకులే కాదు, రాకెట్లు సైతం ప్రయోగిస్తూ సాధారణ జనజీవితాన్ని అల్లకల్లోలం చేస్తున్నా, అక్కడి ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తూ కూర్చోవడం తప్పించి, అల్లర్లను అణచివేయడానికి ఇదమిత్థంగా తీసుకున్న చర్యలేమీ లేవు. బీరేన్ సింగ్ చేత రాజీనామా చేయించారు సరే. ఇప్పుడు ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరికి అప్పగిస్తారనేది కీలకమైన ప్రశ్న. ముఖ్యమంత్రి పదవిని చేపట్టేవారెవరైనా ప్రస్తుత సంక్షోభానికి చరమగీతం పాడగలిగే సత్తా ఉన్న నాయకుడై ఉండాలి. అల్లర్లకు కారణమైన ప్రధాన వర్గాల నేతలను చర్చలకు రప్పించడమే కాదు, రాజకీయ నేతలు, ప్రభుత్వాధికారులతోపాటు పౌరహక్కుల నేతలకూ చర్చలలో ప్రాతినిధ్యం కల్పించడం ముఖ్యం. అంతకంటే ముందు, ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్లనుంచి అపహరించిన, అక్రమంగా కూడగట్టుకున్న ఆయుధాలన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. మైతేయిలు, కుకీల మధ్య సోదరభావం పాదుగొని, ఇకపై కలసిమెలిసి జీవించేందుకు అవసరమైన చర్యలు చేపడితే, నిరాశ్రయులైన ప్రజలు ధైర్యంగా స్వస్థలాలకు చేరుకోగలుగుతారు. మణిపూర్‌లో శాంతిసుమాలు విరబూసేందుకు ఆస్కారం ఏర్పడుతుంది.

